


## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:
కరీంనగర్ పట్టణంలో శ్రీవేంకటేశ్వర స్వామి వారి అష్టమ (8వ) వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శ్రీవేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి కళ్యాణంలో సతీసమేతంగా పాల్గొని, స్వామి వారికి పట్టు వస్త్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్పించారు.


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 8, ఫిబ్రవరి 2025 16 పేజీలు





**కొనరావుపేట, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నిలకు సంబంధించి నోటిఫికేషన్ త్వరలో వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇప్పటికే గ్రామాల్లో సందడి మొద్కలెంది. గ్రామ పంచాయతీలకు, ఆయా పంచాయతీల్లో వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈసారి పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారా..? లేక కొత్త రిజర్వేషన్లు ప్రకటించి రిజర్వేషన్లు మారుస్తారా..? అనే దానిపై సంగిద్ధంలో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

# రిజర్వేషన్లపై.. సర్వత్రా ఉత్కంఠ

**ఇప్పటికే గ్రామాల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి**

**ప్రేమగా పలకరిస్తూ ఆకట్టుకుంటున్న ఆశావాహులు**

గ్రామాల్లో సామాజిక వర్గాలను బట్టి రాజకీయ పార్టీల నాయకులు రిజర్వేషన్లను ఎవరికి వారే అంఛనా వేసుకుంటున్నారు. రిజర్వేషన్లు వెలువడిన వెంటనే పోటీ చేసేందుకు ఇప్పటి నుంచి సంసిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటి నుంచే ఆశావహులు గ్రామాల్లో ప్రజలతో ప్రేమగా పలకరింపులు ప్రారంభించిన ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. రిజర్వేషన్ తమకే అనుకూలంగా వస్తుందని.. ఎవరికి వారే ప్రచారాలు చేసుకుంటూ ప్రజలతో మమేకమై ఓట్ల రాజకీయానికి తెరలేపారు. అంతేగాకుండా ప్రస్తుతం ఉన్న పార్టీలోనే కొనసాగాలా... లేదా వేరే పార్టీలోకి మారాలా అనే ఆలోచనల్లో కొంత మంది ఉన్నట్లు వినిపిస్తుంది. ఇది ఇలా ఉంటే మరికొంత మంది పార్టీలతో సంబంధం లేకుండా ఓటర్లను పలకరిస్తున్నారు. ప్రధానంగా చాయ్ హెటళ్ల వద్ద పంచాయితీ ఎన్నికల విషయంపై జోరుగా

2 లో..





2 లో..

# వైభవోపేతంగా శ్రీ మహంకాళి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

**ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేటీఆర్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:
గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ మహంకాళి దేవాలయ విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం కన్నుల పండుగగా సాగింది. బుధవారం నుండి మొదలైన ప్రతిష్ట మహోత్సవ వేడుకలు మూడు రోజులుగా కొనసాగాయి. వేద పండితులు రాచర్ల రవిచంద్ర శర్మ, గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ లతోపాటు పలువురు పండితుల మంత్రోత్సవాలతో ఆలయంలో ధ్వజస్తంభ,

## డిటిసి పుప్పాల శ్రీనివాస్, బంధువుల ఇళ్లలో ఏసీబీ సోదాలు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త
జగిత్యాల జిల్లా కేంద్రంలోని విజయపురి కాలనీలోని హన్మకొండ డిటిసి పుప్పాల శ్రీనివాస్ ఇంట్లో బంధువుల ఇంట్లో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. డీటీసీపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని అందిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయన బంధువులు, సన్నిహితుల ఇండ్లలో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి సీఐ తిరుపతి, సిబ్బంది పున్నం చందు ,కృష్ణ కుమార్ సోదాలు నిర్వహిస్తున్నారు.. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# రిజర్వేషన్లపై సర్వత్రా ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి..)

చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయో.. లేదోనని భావిస్తూనే మరోవైపు కీలక నేతలు సర్పంచులుగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. పదేండ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో ఆ పార్టీలో నాయకులు స్థానిక సంస్థపై ఎన్నికల జోష్ పెంచుకున్నారు. గతంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలుగా ఎక్కువ మంది బీఆర్ఎస్ చెందిన వారే గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి పార్టీకి పనిచేసిన వారు ఈసారైనా స్థానిక ఎన్నికలలో తమకు పదవీ యోగం ఉంటుందని ఆశలో ఉన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులపై ఆశలు పెంచుకొని వివిధ పార్టీల నాయకులు పార్టీల పెద్దల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నంలో ఆశావాహులు ఉన్నారు.ఎవరికి కలిసోస్తుందో... అధికారంలో ఉన్న పార్టీ మద్దతు ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని ఆ పార్టీ నుంచి టికెట్ పొందేందుకు ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో నాలుగేండ్లు పాటు అధికారంలో ఉంటుంది. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం కలిసొస్తుందని కాంగ్రెస్‌లోని ఆశావాహులు ఉన్నారు. ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ పంచాయతీ ఎన్నికలపై దృష్టి పెట్టింది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకపోవడం వంటి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తేనే స్థానిక ఎన్నికలలో పట్టు సాధిస్తామని ధీమాలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలలో వ్యక్తి ముఖ్యమని పార్టీ కాదని మరి కొందరు వాధిస్తున్నారు. ఏ పార్టీ మద్దతుతో ఎవరెవరికి పోటీ ఉంటుందో గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్లు అనుకూలిస్తే సర్పంచ్ నీకు, ఎంపీటీసీ నాకు అంటూ లెక్కలు వేసుకుంటున్నారు.

# నాణ్యత పరమైన పురోగతి సాధించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**బోధన నాణ్యతపై హెడ్ మాస్టర్‌లు దృష్టి సారించాలి**

**10వ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి**

**విద్యలో మనం సాధిస్తున్న విజయాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఫిబ్రవరి 07ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల అభ్యాసన స్థాయిలలో నాణ్యత పరమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షల సన్నద్ధత, విద్యా శాఖ కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు విద్య అందుతుందన్న నమ్మకం తల్లిదండ్రులకు కల్పించాల్సిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధన పద్ధతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పిల్లలకు పాఠ్యాంశం సులభంగా అర్థమయ్యేలా బోధన జరగాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పిల్లలకు ఉపాధ్యాయులు ఎలా బోధిస్తున్నారు, సబ్జెక్టు బోధించే అంశంలో ఉపాధ్యాయుల దగ్గర ఏవైనా లోపాలు ఉన్నాయా గమనించి అవసరమైన సలహాలను టీచర్లకు హెడ్ మాస్టర్ లు సూచించాలన్నారు. మార్కులపై మాత్రమే కాకుండా పిల్లలకు ఎంత వరకు అర్థం అవుతుంది, చివరి బెంచ్ విద్యార్థికి కూడా సబ్జెక్టుపై ఆసక్తి కల్గించేలా చేయాలని, టీచర్లకు అవసరమైన గైడెన్స్, శిక్షణ అందించాలని అన్నారు. పాఠశాల తరగతి గదిలో పిల్లలతో ఇంటరాక్షన్ ఎక్కువ జరగాలని, పిల్లల ఏకాగ్రత పెంచేలా బోధన చేయాలని అన్నారు. కొంత వెనుకబడిన విద్యార్థులతో ప్రత్యేకంగా కూర్చుని మాట్లాడాలని అన్నారు. రాబోయే 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టేలా తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అన్నారు.పరీక్షల సమయంలో విద్యార్థులు పౌష్టికాహారం మాత్రమే తీసుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి అర్హతకు 10వ తరగతి మార్కులే ప్రధానమని, ఉద్యోగ ఇంటర్వ్యూకు వెళ్ళినప్పుడు 10వ తరగతి మార్కులను చూస్తారే గాని ధనిక, పేద వర్గాలని చూడరని అన్నారు.మనమంతా ధృడ సంకల్పంతో, పట్టుదలతో పనిచేస్తే మన పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని, తద్వారా రాబోయే తరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందని అన్నారు.ప్రభుత్వ విద్యారంగం వైభవానికి మనమంతా కలిసి పని చేయాలని, ఒకే రోజు అద్భుతమైన మార్పు సాధ్యం కాకపోయినా పాజిటివ్ డైరెక్షన్ వైపు మనం పని చేయడం ప్రారంభిస్తే కొన్ని సంవత్సరాల తర్వాత ప్రభుత్వ విద్యలో అద్భుతమైన మార్పులు వస్తాయని, విద్యతో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని కలెక్టర్ తెలిపారు. అమ్మా, నాన్నలతో పాటు పిల్లల భవిష్యత్తును మంచి మార్గంలో నడిపించే అవకాశం గురువుకి దొరుకుతుందని, విద్యార్థులు మంచి విద్యను అందించి వారి జీవితాల్లో మార్పు తీసుకొని వచ్చేలా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఉపాధ్యాయులు పిల్లల కోసం పని చేస్తున్నా మన్న బాధ్యతను దృష్టిలో ఉంచుకోవాలని, ఉపాధ్యాయుడిగా ఎంత మందిని పిల్లలను ప్రయోజకులుగా చేశామనేది ముఖ్యమని, మన వల్ల ఇంత మంది పిల్లలు ప్రయోజకులు అయ్యారంటే మనకు గర్వంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు ఉన్న ఆసక్తులను గమనించి వారిని ఆ రంగాలలో ప్రోత్సహించాలని, పరీక్షలపై విద్యార్థులకు ఉన్న భయాన్ని తొలగించి, నమ్మకంతో సునాయసంగా పరిక్షలు రాసేందుకు కృషి చేయాలని, విద్యార్థుల విద్యా స్థితి గతులను పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు సహకారం అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పంచసూత్రాలైన ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను సంప్రదించాలని, సరైన కారణాలు తెలుసుకొని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల పట్ల కొంతమంది ప్రజలకు ఉన్న అపోహాలు తొలగించే దిశగా, విద్యా వ్యవస్థలో ప్రభుత్వం నూతనంగా కల్పిస్తున్న వసతులు, పాఠశాలలో మారుతున్న బోధన పద్ధతులు, వస్తున్న ఫలితాలపై ప్రచారం కల్పించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న స్థితిగతులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు, అలాగే మన విద్యార్థులు సాధించిన ఫలితాలు అందరికి, ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసే లాగా చేయాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా శ్రీ మహంకాళి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి..)

శ్రీ మహంకాళి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవం పురస్కరించుకొని మహంకాళి దేవి యంత్ర మూర్తి స్థాపనం, శిఖర ప్రతిష్ట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవంలో సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం లతోపాటు పలువురు నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి మంగళహారతులు ఒడిబియ్యం కట్ట కానుకలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవ వేడుకలు నిర్వహించారు. సంఘ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు.

# రెవెన్యూ, ఇన్ వర్డ్ సెక్షన్లను పరిశీలించిన కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయం లోని ఇన్వార్డ్ సెక్షన్ రెవెన్యూ సెక్షన్ ని సందర్శించి అక్కడ ఎంతమంది పనిచేస్తున్నారు ఎవరెవరు ఏ పని చేస్తున్నారు అనేది పరిశీలించారు. రెవెన్యూ సెక్షన్లో కౌంటర్ వద్ద ఇద్దరు ఉండడంతో ఒకరిని ఫీల్డ్ మీదకు వెళ్లాలని సూచించినట్లు తెలుస్తుంది. అలాగే ఇన్ వార్డు సెక్షన్లో ఎక్కువమంది ఉండడంతో వారిని కూడా ఇతర డ్యూటీలకు మళ్ళించే అవకాశం ఉంది.అక్కడ ఏ రిజిస్టర్ మైంటైన్ చేస్తున్నారు ఎవరెవరు కంప్లైంట్స్ రిసీవ్ చేసుకుంటున్నారు ఎవరు ఏ పని చేస్తున్నారు కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ను పరిశీలించారు.

# ముందస్తు ఎన్నికల వ్యూహ ప్రణాళిక సన్నద్ధం

**పోలీసులకు సవాల్‌గా మారకుండా రూట్ మ్యాప్**

**నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా అప్రమత్తంగా ఉండాలి**

**రాబోయే పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష**

**వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త**

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికతో వ్యూహాన్ని సన్నద్ధం చేసుకో వాలని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశించారు, శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుంచి నిర్వహి ంచిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన సమీక్షించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు మండల ప్రాదేశిక జిల్లా ప్రాదేశిక స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించుకోవడానికి ఇప్పటినుండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఈ ఎన్నికలకు ఎప్పుడు నోటిఫికేషన్ విడుదలైన ఎప్పుడు తేదీలు ఖరారైనముందే పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు, జిల్లా వ్యాప్తంగా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేయలన్నారు ఎన్నికల బందోబస్తు పోలీసులకు సవాలుగా మారకుండా ముందుగా పోలీసు అధికారులు బందోబస్తుకు అవసరమైన రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలన్నారు, క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్లో పోలింగ్ బూతులు వద్ద పరిస్థితులు వనరులపై అధ్యయనం చేసుకొని వివరాలు సేకరించాలని సూచించారు, జిల్లాలో సాధారణ సమస్య ,అత్యంత సమస్యాత్మక ,కేటగిరీల్లో పోలింగ్ బూతులను విభజించే మేరకు బందోబస్తు రూపొందించుకోవాలన్నారు, ఎన్నికల సందర్భంగా సంబంధిత నేరాల చరిత్ర ఉన్న రౌడీ షీటర్లు ఎన్నికల్లో శాంతి భద్రతలకు విగాథకలిగించే వారి జాబితాను ఇప్పుడు నుండి సిద్ధంచేయాలన్నారు, గత ఎన్నికల సందర్భంగా ఎవరెవరు పై ఎన్ని కేసులు ఉన్నాయనే వివరాలను పోలీస్ స్టేషన్ వారీగా సేకరించి పగడ్బందీగా ఉంచుకోవాలన్నారు, ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తద్వారా నిందితులకు శిక్ష పడే విధంగా బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ సమా వేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఎ నరేష్ కుమార్ పర్సనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ జీ ప్రసాద్ రావు ఏసీపీలు వెంకటేష్ పాల్గొన్నారు.

# సింగరేణిలో అధికారుల సమస్యలపై సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఎంఒఎఐ అన్ని ఏరియాల బాడీలతో గోదావరిఖనిలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో రామగుండం, బెల్లంపల్లి రీజియన్, ఎస్‌టిపిపి ప్రతినిధులు ప్రత్యక్షంగా, భూపాలపల్లి, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు, కార్పొరేట్ ప్రతినిధులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సిఎంఒఎఐ జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, వైస్ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావే శంలో అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మిపతి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ పి.రాజీవ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సిహెచ్.రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో అధికారుల వేతనాల్లో భాగమైన పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే 202223కు సంబంధించి, కోల్ ఇండియాలో జూన్ 2024లో చెల్లించబడిరదని, సింగరేణిలో ఇప్పటి వరకు చెల్లింపు చేయక పోవటం పట్ల అసంతృప్తి, ఆందోళన వ్యక్తం చేశారు. ఫంక్షనల్ డైరెక్టర్స్ విషయంలో కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితి, తద్వారా సంస్థ పురోభివృద్ధికి, ఈ సంవత్సరం లక్ష సాధనకు తీసుకునే నిర్ణయాలో తీవ్ర జాప్యం కారణంగా సంస్థ వృద్దికి విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నవంబర్ 25, 2024న అధికారుల సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో దృష్టికి తెచ్చిన అధికారుల సమస్యల సాధనలో జరుగుతున్న జాప్యం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణకు పూనుకోవాలని, ఎలాంటి ఆందోళన కార్యక్రమాలకు కమిటీ పిలుపునిచ్చిన పూర్తి స్థాయిలో మద్దతు తెలియజేస్తామని, ఒకటి రెండు రోజులలో దశల వారీగా కార్యాచరణ ఆరంభించాలని తీర్మాణించారు. ఈ సమావేశంలో వివిధ ఏరియాల ప్రెసిడెంట్లు మల్లేష్, పెరుమాల్ల శ్రీనివాస్, డాక్టర్ విష్ణు, కోల మల్లేష్, అంజయ్య, ఎస్.మధుసూదన్, వెంకట రమణ, ఎస్.శ్రీనివాస్, సత్యారి రమేష్, లక్కాకుల మహేష్, బొంకూరి మోహన్, రామకృష్ణ, డాక్టర్ మధు, అప్పారావు ప్రత్యేక్షంగా, ఆన్‌లైన్ ద్వారా విజయభాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నర్సింహ రావు, వెంకట రమణా రెడ్డి, శివ ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

## ఈ విద్యా సంవత్సరం పదిలో మార్పులు చేసిన ప్రభుత్వం

### -సీనియర్ విద్యావేత్త డాక్టర్ ఒల్లాల శ్రీనివాస్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఈ విద్యా సంవత్సరం పదో తరగతి (2024 2025) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్ఎస్సి బోర్డు కౌన్సిల్ పదో తరగతిలో పలు మార్పులు చేసిందని విద్యార్థులు అవగాహన పెంచుకొని పరీక్షలకు సిద్ధం కావాలని సీనియర్ విద్యావేత్త డాక్టర్ ఒల్లాల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి పది పరీక్షలు రాసే విద్యార్థులకు 24 పేజీల బుక్ లెట్ ఇస్తారని, గతంలో విడిగా పేపర్లు ఇచ్చేవారని, ఆన్సర్లు రాసిన పేపర్ల ను దారంతో కట్ట వలసి వచ్చేదని ప్రస్తుతం అలాంటి అవసరం లేదన్నారు. పేపర్ల బదులు బుక్లెట్ మాత్రమే ఇస్తారని, ఈ ఏడాది నుంచి గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేశారని కేవలం విద్యార్థులకు మార్కులు మాత్రమే వేస్తారని అన్నారు. ఇంటర్నల్, తీయరి పరీక్షల మార్కులను కలిపి మొత్తం మార్కులు వేస్తారని, ఈ ఒక్కసారి మాత్రమే ఇంటర్నల్ మార్కులు ఉంటాయని వచ్చే ఏడాది నుండి ఇంటర్నల్ మార్కులు ఉండవని అన్నారు. వంద మార్కులకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసారి పదవ తరగతి మెమోపై పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ అనగా పెన్ నంబర్ను ప్రత్యేకంగా ప్రింట్ చేస్తారని, ఒక వ్యక్తికి ఆధార్ నెంబర్ ఎలాగో విద్యార్థులకు పెన్ నెంబర్ అలాగే పని చేస్తుందన్నారు. సైన్సులో బయో సైన్స్ , ఫిజికల్ సైన్స్ పేపర్స్ ను రెండు రోజులపాటు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకుని పరీక్షలకు సిద్ధం కావాలని డాక్టర్ శ్రీనివాస్ సూచించారు.

## దివంగత ఎంపిడిఓ అలీం సంతాప సభ

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, అంతర్గాం తహశీల్దార్ తూం రవీందర్ ఆధ్వర్యంలో గుండెపోటుతో మరణించిన దివంగత అంతర్గాం ఎంపిడిఓ ఎండి.అలీం సంతాప సభను ఎంపిడిఓ కార్యాలయంలోశుక్రవారం నిర్వహించారు. గుండెపోటుతో మరణించిన అంతర్గాం ఎంపిడిఓ ఎండి.అలీం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ, మృతి పట్ల ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రత్యేక అధికారి రవూఫ్ ఖాన్, ఎంపిడిఓ బి.వేణుమాధవ్, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ఎం.కరుణాకర్, ఉపాధి హామీ ఎపిఓటి రమేష్ తదితరులున్నారు.

## నులి పురుగులతో రక్తహీనత

### -డాక్టర్ శ్రీనివాస్

కాల్వశ్రీరాంపూర్ - ప్రభాతవార్త:



నులిపురుగులు కడుపులో ఉంటే రక్తహీనత ఉంటుందని ప్రభుత్వాసుపత్రి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఈ నెల 10న ఉన్న కారణంగా ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీలకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి 19 ఏళ్ల లోపు ఉన్న వారందరికీ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల, అంగన్వాడి సెంటర్లలో ఈ నెల 10న నులిపురుగు నివారణ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. పిల్లల్లో నులిపురుగులు ఉంటే వ్యాధుల లక్షణాలు కనబడతాయి అన్నారు. నులిపురుగులు లేని పిల్లల్లో వ్యాధులు లేకుండా హుషారుగా ఉంటారు అన్నారు. నులిపురుగులు కడుపులో ఉంటే పోషకాలలోపం, ఆకలి మందగించుట, బలహీనత తో పాటు కడుపులో నొప్పి, వికారము, వాంతులు, విరోచనాలతో పాటు బరువు తగ్గుతారు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పిల్లలకు తప్పకుండా నులిపురుగు మాత్రలు వెయ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భావన, చందన, ఎంఈఓ మహేష్, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ ఈఓ శ్రీనివాస వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ ఆవునూరి ప్రశాంత్. శుక్రవారం స్థానిక బస్టాండ్ నుంచి మార్కండేయకాలనీ వైపు ఆటోలో వెళ్తున్న ప్రయాణికుడు విలువైన ఫోన్‌ను ఆటోలో జార విడుచుకున్నాడు. దాన్ని గమనించిన ఆటో డ్రైవర్ ప్రశాంత్ నిజాయి తీతో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫోన్‌ను అప్పగిం చాడు. దీంతో సెల్‌ఫోన్ యాజమానిని పిలిచి బాధితునికి ఆటో డ్రైవర్ చేతుల మీదుగా వన్‌టౌన్ ఎస్ఐ రమేష్ సెల్‌ఫోన్‌ను అప్పగించారు. పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అప్పగించి నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ ప్రశాంత్‌ను ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్, పోలీసు సిబ్బంది అభినందించారు. బాధితుడు ఆటో డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## నాటుబాంబుతో ట్రాక్టర్లు పేల్చాలని యత్నించిన వ్యక్తి అరెస్ట్

కొనరావుపేట, ప్రభాతవార్త:

నాటు బాంబుతో ట్రాక్టర్ను పేల్చాలని యత్నించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు కొనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కొనరావుపేట మండలం వెంకటరావుపేట చెందిన గురుక ఎల్లయ్య కు సంబంధించిన జాన్ డీర్ ట్రాక్టర్ సైలెన్సర్ లో డిసెంబర్ 29, రాత్రి సమయంలో ఎవరో నాటు బాబు పెట్టారని, నాటుబాంబుతో తన ట్రాక్టర్ను పేల్చివేసి తనకు నష్టం కలుగజేయా లని ప్రయత్నించారని కొనరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు విచారణ జరిపి ఫిబ్రవరి 7, 2025 శుక్రవారం రోజున అదే గ్రామానికి చెందిన మానుక మహిపాల్ అనే నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి నాటు బాంబును స్వాధీనం చేసుకొని, అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి వివరించారు.

## ఆయుర్వేదిక్ మందుల కంపెనీ యజమానికి 10,000 జరిమానా

### -ఒక నెల జైలు శిక్ష

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:

ఆగస్టు 2024వ సంవత్సరంలో జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ తనిఖీల్లో భాగంగా సిగ్గడి స్టోన్ క్యాప్సూల్స్ అనే ఆయుర్వేదిక్ మందు యొక్క లేబుల్ పై తప్పుదోవ పట్టించే ఆరోగ్య వాదనలు ఉండడంతో హిమాచల్ ప్రదేశ్ కు చెందిన రోహిణి బయోకేర్ అనే కంపెనీపై డ్రగ్స్ , మ్యాజిక్ రెమెడీస్ ఆక్ట్ 1954 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. ఈ కేసులో వాదనలు విన్న జగిత్యాల జూనియర్ సివిల్ జడ్జి టి. జితేందర్. కంపెనీ యజమానికి పదివేల రూపాయలు జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష విధించినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర తెలిపారు.

## కోర్టు సమన్లు ధిక్కరించిన ఐదుగురు జైలుకు

పెగడపల్లి, ప్రభాతవార్త:



కోర్టు సామన్లు ధిక్కరించిన ఐదుగురు వ్యక్తులను జైలుకు పంపినట్లు పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవికిరణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన పరిసే రాయమల్లు, నామ సాని రాజయ్య, నామసాని రాజకుమార్, ఎనగందుల విక్రమ్ , సట్టా నాంపల్లి అను వ్యక్తులకు పలు కేసులలో కోర్టు నుండి సమన్లు రాగా అట్టి సమన్లు అందించి కోర్టులో హాజరు కావలసిందిగా వారికి తెలుపగా, అట్టి కోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా గత కొన్ని రోజులుగా తప్పించుకొని తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులపై వారెంట్ జారీ చేయగా శుక్రవారం ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కోర్టు ముందు హాజరు పరచగా జగిత్యాల జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వినీల్ కుమార్ ఐదుగురు వ్యక్తులకు వారం రోజులు జైలు శిక్ష విధించారు. ప్రతి ఒక్కరు కోర్టు ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై తెలిపారు. లేనిచో చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకటరెడ్డి , సంపత్ పాల్గొన్నారు

### దుప్పులు సంరక్షణకు సింగరేణి చే పార్కు చుట్టూ ఫెన్సింగ్ , ఎక్సరే మిషన్ ప్రారంభించిన జి ఎం

సత్తుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాత వార్త: సత్తుపల్లి పట్టణంలో సింగరేణి సంస్థ దుప్పులు బయటికి వెళ్ల కుండా ఉండటానికి ఫెన్సింగ్ నిర్మించడానికి రూ కోటి రూపాయలు మంజూరు చేసింది.

### పాస్‌పోర్ట్ పోయింది

నాపేరు మహమ్మద్ ఉమెరొద్దీన్ S/O మహమ్మద్ అజరొద్దీన్. ఇ.నం. 5-1-265, జగిత్యాల. నా పాస్‌పోర్ట్ నంబర్ L7680414 గలది. తేదీ 26-12-2024న, లడ్డూ ఖాజా హోటల్ నుండి తహసిల్ చౌరస్తాకు మోటార్ సైకిల్‌పై వెల్లు చుండగా, మార్గమధ్యలో ఎక్కడో నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ పడిపోయినది. ఎవరికైనా దొరికితే దయచేసి 9666675454. M.D. ఉమెరొద్దీన్, జగిత్యాల సంప్రదించగలరు.

## పశు పోషణతో రైతులకు అధిక లాభం

ఓదెల ప్రభాతవార్త.



రైతులు వ్యవస్నాయ తో పాటు పాడి పశు పోషణ పై సరైన రక్షణ చర్యలు తీసుకుంటేనే రైతులకు అధిక లాభం కలుగుతుందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ మల్లేశం అన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలో ఓదెల మండలంలోని పిట్టల ఏలయ్యపల్లె గ్రామం లో ఉచిత పశువైద్య శిబిరం, అలాగే కృతిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడల ప్రర్శన నిర్వహించి నట్టల నివారణ మందులు వాటికి త్రాగించినారు ఈ సందర్భంగా పాడి రైతులకు కృత్రిమ గర్భధారణ వల్లే మేలు జాతి ఆడదూడలు జన్మిస్తాయని పాడి రైతులు కృత్రిమ గర్భధారణ చేసుకోవాలని పశు వైద్యులు సూచించారు. రైతుల కు కృత్రిమ గర్భధారణ పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ప్రోత్సాహంకంగా ఎక్కువ పాల ఉత్పత్తి సాధించిన రైతులు మారం పోశాలు (గేదెలు) బండి శ్రీధర్ (ఆవులు) లను గుర్తించి పశుగణ అభివృద్ధి సంస్థ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో వారిని సన్మానించి పాల క్యాన్లు పంపిణీ చేశారు అలాగే మండలంలోని రైతులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న కిషన్ క్రెడిట్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫారంలు మండల పశు వైద్యశాలలో అందుబాటులో ఉంటాయని దరఖాస్తు ఫారం తో పాటుగా ఆధార్ కార్డు, ఫోటో ,బ్యాంకు పాస్బుక్ జిరాక్స్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమురయ్య ,మాజీ ఉపసర్పంచ్ వేల్పుల సరోజన ఐలయ్య యాదవ్, గోపాల మిత్రులు చీపతి మహేష్, కొండ్ర ఓదెలు, గోపతి ప్రవీణ్, పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## గురుకులం విద్యార్థులకు అస్వస్థత

*గూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల విద్యాలయంలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్న సంఘటన మండలంలో కలకలం రేపింది. ఈ సంఘటనతో అధికార యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తవమైంది. పలువురు విద్యార్థులు గురువారం అర్ధరాత్రి నుండి వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురి కాగా గురుకులం ఎఎన్ఎం ప్రాథమిక చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో కొందరిని గూడూరు సిహెచ్సికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న వెంటనే తహసిల్దార్ శ్వేత ఆసుపత్రిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడగా ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలు గురుకులానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థులు అస్వస్థతకు గురికావడానికి గల కారణాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈలోగా అధికారుల సూచన మేరకు అయోధ్యాపురం పిహెచ్సి వైద్యాధికారిణి యమున ఆధ్వర్యంలో గురుకులంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరం నిర్వహించే సమయానికి గూడూరు సిహెచ్సిలో సాయిప్రసాద్, రాహుల్, యాకుబ్, అనిల్ అనే విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. కాగా వైద్యశిబిరంలో మరో 16 మంది విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురై ఉన్నట్లు గుర్తించి వారికి చికిత్స అందించారు. స్టోర్, వంట సిబ్బందికి వైద్యాధికారిణి పలు జాగ్రత్తలు సూచించారు. కాగా గ్యాస్ట్రిక్ ఇరిటేషన్ కారణంగానే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్యాధికారిణి యమున 'ప్రభాతవార్త' కు తెలిపారు. గురుకులం రెగ్యులర్ మెనూలో భాగంగా గురువారం ఉదయం బోండాలు, మధ్యాహ్న భోజనంలో బీన్స్ కర్రీ, రాత్రి సమయంలో బొబ్బెర గుగ్గిళ్లను విద్యార్థులకు ఆహారంగా అందించగా వాటిని తిన్న విద్యార్థుల్లో పలువురు అదేరోజు అర్థరాత్రి నుండి కడుపునొప్పితో పాటు వాంతులు, విరేచనాలకు గురయ్యారు. అందులో తొలుత ఇద్దరు విద్యార్థులకు ఈ సమస్య తీవ్రంగా ఉండడంతో శుక్రవారం ఉదయమే గూడూరు సిహెచ్సికి తరలించారు. ఆ తర్వాత మరో ఇద్దరు విద్యార్థులను కూడా సిహెచ్సిలో చేర్చి చికిత్స అందించారు.

**పలువురి సందర్శనలు...పరామర్శలు..**

శుక్రవారం మండల పర్యటనలో ఉన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ గురుకులం విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకొని వారికి చికిత్స అందిస్తున్న స్థానిక సిహెచ్సికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. తాను కూడా వారిని స్వయంగా పరీక్షించి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్నాయక్లు కూడా సిహెచ్సిని సందర్శించి చికిత్స పొందుతున్న గురుకులం విద్యార్థులను పరామర్శించారు. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో వెలుగు చూస్తున్న ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలపై వారు ఘాటుగా స్పందించారు.
వి

## అటవీ అధికారుల ఆర్థిక సహాయం

*గంగారం ఫిబ్రవరి 07 ప్రభాతవా ర్త*



గంగారం మండల కేంద్రంలో బూర్క వారి గుంపుకు చెందిన మూడీగా విరస్వామి అటవీ శాఖలో బేస్ క్యా పు లో విధులు నిర్వహిస్తూ గత కొన్నిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు,విరస్వామి నిరుపేద కుటుంబం కావడంతో విరస్వామికి ముగ్గురు కూతుర్లు ఉండగా వారికి అండగా గంగారం అటవిశాఖ అధికారి శ్రీనివాసన్ ఆధ్వర్యంలో రేంజి పరిధిలో ఉద్యోగస్తులు అందరూ కలసి ఒక్క లక్ష పన్నెండు వెయిల రూ,,చెక్కును వారి కుటుంబసభ్యులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు,బూర్క వెంకటయ్య,యాదగిరి, డీఆర్వో లు,కారుణ నాయక్,సతీష్,ఎఫ్ ఎస్ ఓ లు,రామదాసు,వెంకటేశ్వర్లు,లక్ష్మణ్, ఎఫ్బీవోలు,సత్యం, విష్ణు,రమేష్,రాంబాబు, వెంక్కన్న,జ్యోతి, సుదీర్, ఫుసింగ్,జ్ఞానేశ్వర్,బేస్క్యాంపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లోకి

*కొత్తగూడ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*



మండలం లోని ఓటాయి గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీకి చెందిన చెన్నూరి సోమయ్య, చెన్నూరి విజయ్, పోలే రాజు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు కొత్తగూడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం వీరికి ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రూప్ సింగ్, ఓటాయి గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల సారంగపాణ,కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బోగినేని ప్రశాంత్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నోముల ప్రశాంత్ యాదవ్, కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, తురస దామోదర్ మండల యూత్ నాయకులు చొప్పరి కుమార్ కందుల సందీప్, ఎరుకల రాజ్ కుమార్,పున్నం కుమార్, సాయి, ఎల్ల య్యభాస్కర్ రెడ్డి, వెంకటేష్, పరుషరాములు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నమూనా ప్రారంభం

### - నెరవేరనున్న పేదల సొంతింట కల

*కొత్తగూడ ఫిబ్రవరి 7 ప్రభాత వార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను ప్రజలపాలన భాగంగా ప్రతి పేదవాడికి సొంతంటీ ని నిర్మిస్తామని అనే నినాదంతో ఎన్నికలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అందుకు అనుగుణంగా ప్రజా పాలన సాగిస్తుంది.. అందులో భాగంగా శుక్రవారం రోజు కొత్తగూడ మండలం కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో హౌసింగ్ ఏ ఈ లు జగదీశ్ , లాలసాబ్ మండల అధికారుల కలిసి ఇందిరమ్మ ఇల్లు నమూనా కు ముగ్గు పోయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతు పేద ప్రజలు ఎన్నాళ్ళుగానో ఎదురుచూసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరలో గ్రామ గ్రామన ప్రారంభం జరుగుతయాని అన్నారు.ఈ కార్యక్రమం లో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి. మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ సెక్రటరీ నోముల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



మండలములోని జవహరిపేట గ్రామంలో కాంపెల్లి బాబు ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబ సభ్యులకు బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతి రెడ్డి శుక్రవారం 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు .అదే గ్రామంలో బామండ్ల ఎల్లవ్వ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు . ఈ కార్యక్రమంలో మంకాలి బాబు, కాంపెల్లి స్వామి , గజ్జల శ్రీనివాస్, కంపెల్లి రాజు, మంద గంగయ్య, కాంపెల్లి మహేశ్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ భక్త మార్కండేయ వార్షికోత్సవ మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. వార్షికోత్సవం పురస్కరించుకుని శ్రీదేవి సహిత రుద్ర హోమం మహా మృత్యుంజయ గాయత్రి హోమం పూర్ణాహుతి తదితర పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సవాలతో ఆలయంలోని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళ హారతులు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. వార్షికోత్సవ వేడుకలలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటక మృత్యుంజయముతో పాటు పలువురు నాయకులు వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా వార్షికోత్సవ వేడుకలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంఘ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు.

## మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



మహాశివరాత్రి సందర్భంగా గోదావరిఖని ఆర్ టీ సి బస్టాండ్ నుండి ఈనెల 19న తమిళనాడు లోని అరుణాచలం కు ప్రత్యేక బస్ ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ నాగభూషణం తెలిపారు. కాణిపాకం, మహాలక్ష్మి టెంపుల్, వేలూరు దర్శనం అరుణాచల గిరి ప్రదర్శన అనంతరం తిరుగు ప్రయాణంలో జోగులాంబ దేవస్థానం, 22న సాయంత్రం తిరిగి ఖనికి చేరనున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 70135 04982 సంప్రదించాలని తెలిపారు.

## అపార్ నమోదు సకాలంలో పూర్తి చేయండి


*కొత్తగూడ ఫిబ్రవరి 7 ప్రభాత వార్త*

పాఠశాలలలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే అపార్ అత్యంత ప్రధానమైనదని,మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మినారాయణ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ క్రీడా పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎం ఈ వో మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి తల్లి లేదా తండ్రి ఆధార్ తో... విద్యార్థి ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తయినపుడే... విద్యార్థికి అపార్ నంబర్ కేటాయించబడుతుందన్నారు. అదే విదంగా విద్యార్థుల ప్రతిభకు సంబంధించిన గ్రేడింగులను సకాలంలో ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. అదే విదంగా విద్యార్థులలో సామర్థ్యాలు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్, ఆశ్రమ ఉన్నత బాల బాలికల ప్రధానోపాధ్యాయులు సారయ్య, రవీందర్ రెడ్డి, గాంధీనగర్ గురుకుల ప్రిన్సిపాల్ కల్పన, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది సరిత, ఉపేందర్, వెంకన్న,అశోక్ పాల్గొన్నారు



## అమ్మ ఆదర్శ పనుల నిధులు రు.18.74 కోట్లు
# విడుదల చేయాలని సీఎంకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



అమ్మ ఆదర్శ పాఠశాలలకు 18.74 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ రాశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పం తో అమ్మ ఆదర్శ పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం లో భాగంగా జగిత్యాల జిల్లాలోని 517 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద రు.29,44.51 కోట్ల విలువైన పనులు మంజూరు కాగా, పాఠశాలల్లో ఇప్పటికే రు.22,51.46 కోట్ల విలువైన పనులు మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు.అభివృద్ధి పనుల నిధులు ఇప్పటికే రు.10.70 కోట్లు విడుదల చేయగా, మరో 18,74.51 కోట్లు విడుదల చేయాల్సి ఉందని లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద చేపట్టిన పనులకు నిధుల విడుదలలో జాప్యం తో మహిళా సంఘుల సభ్యులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా నిధులు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డినీ కోరారు.

## జిల్లాలో 5వ రోజు ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఐదవ రోజున ప్రశాంతంగా ముగిసాయి ఉదయం పూట 7 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. ఇతర పరీక్షా కేంద్రాలను పరీక్షల కన్వీనర్ బి నారాయణ మరియు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు ఉదయం పూట జరిగిన ప్రాక్టికల్ పరీక్షలో 246 మంది విద్యార్థులకు గాను 239 విద్యార్థులు హాజరైనారు 7 మంది విద్యార్థులు గైరాజరైనారు మధ్యాహ్నం జరిగిన పరీక్ష లో 241మంది విద్యార్థులకు గాను 233 మంది విద్యార్థులు హాజరైనారు 8మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు పరీక్షల కన్వీనర్ శ్రీ నారాయణ తెలియజేశారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:**



జగిత్యాల మండలం రూరల్ గ్రామం అంబారిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్యాల రామారావు ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు నరసింహస్వామి ఆలయ స్వామివారి చిత్రపటం తో పాటు శేష వస్త్రంతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల కలెక్టరేట్ కాంట్రాక్టర్ గంద్ర యాదగిరిరావు పాల్గొని ఈనెల 12వ తేదీన ఆలయ 25వ వార్షిక కళ్యాణ మహోత్సవం లో నిర్వహించే అన్నదానానికి .. 10,116 అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్లపేట మాజీ సర్పంచ్ సుధాకర్ రావు మాకులూరి జితేందర్ రావు అంబర్పేట మాజీ సర్పంచ్ గంగాధర్ ఆలయ చైర్మన్ మల్లేశం మనోజ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనుల గూర్చి జితేందర్ రావు వారికి తెలియజేశారు

## అన్య మత ప్ర ప్రచారం నిషేధం

### అంబారిపేట గ్రామస్తులంతా ఏకమై అన్యమత ప్రచారం నిషేధం అని బోర్డ్స్

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:**




జగిత్యాల మండలంలోని అంబారిపెట్ గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అన్య మతస్థులకు ప్రవేశం లేదు అని అంబారిపెట్ గ్రామస్తుల, యూత్ సబ్యులు అందరు కలిసి అన్య మతస్థులకు ప్రవేశం లేదు అని బోర్డ్ పెట్టారు ఒకవేళ ఎవరైనా వచ్చి ప్రచారం చేస్తే తగు చరియలు తీసుకోబడును అని తీర్మానం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు అందరు పాల్గోన్నారు

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఊరేగింపు సేవ తోప్రారంభమైన బీర్పూర్ జాతర

**ప్రభాత వార్త బీర్పూర్:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని అతి పెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జాతర బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవం శుక్రవారం రోజు స్వామివారి ఊరేగింపు సేవతో ఘనంగా ప్రారంభం అయినది. 9వ తేదీన జరగబోయే కళ్యాణ్ అర్థం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు భక్తుల వద్దకు బయలుదేరి వెళ్లినట్టుగా స్వామివారి ఊరేగింపు పల్లకి సేవ బీర్పూర్ గ్రామం గుండా ప్రారంభమై నర్సింహులపల్లి పురవీధుల్లో స్వామివారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. స్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు సేవలో గ్రామాలలోని భక్తులు భక్తిశ్రద్ధలతో మంగళహారతులతో సంగీత వాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా స్వామి వారి ఊరేగింపును ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, ఎస్సై కుమారస్వామి, ఆలయ సిబ్బంది మరియు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు అర్చక సిబ్బంది భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## మెయింటనెన్స్ దృష్ట్యా విద్యుత్ అంతరాయం

**జగిత్యాల రూరల్ప్రభాత వార్త:**

జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలలో శనివారం రోజున మధ్యాహ్నం 04.00 గంటల నుండి 05:30 గంటల వరకు 33/11 కేవి పొలాస సబ్ స్టేషన్ 33/11కేవీ పోరండ్ల సబ్స్టేషన్లలో మెయింటనెన్స్ దృష్ట్యా పొలాస పోరండ్ల సబ్ స్టేషన్ పరిదులలోని పొలాస గుల్లపేట అగ్రికల్చర్ కాలేజ్ ఎక్స్ప్రెస్ ఫీడర్ పోరండ్ల కన్నాపూర్ బాలపల్లి కండ్లపల్లి హనుమాజిపేట్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు అని బి సుందర్ ఎఈ. ఓ పి పొలాస తెలిపారు.

## సీనియర్ న్యాయవాది విష్ణుదాస్ శంకర్రావు కుటుంబానికి శాసనసభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ పరామర్శ

**జ్యగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది స్వర్గీయ విష్ణుదాస్ శంకర్రావు సతీమణి శ్రీమతి పద్మబాయి బుధవారం మృతి చెందారు.ఈ సందర్భంలో.. జగిత్యాల శాసనసభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ వారి కుటుంబసభ్యులను శుక్రవారం పరామర్శించారు. చిన్న నాటినుండి ఈ కుటుంబంతో ఎంతో సాన్నిహిత్యంగా ఉండేవారమని శాసనసభ్యులు డా. ఎం. సంజయ్ కుమార్ గుర్తుచేసుకున్నారు. వెంట రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్,దాసు,శ్రీనివాస్, గంగాధర్,తదితరులు ఉన్నారు.

## జగిత్యాల వార్త



## పోటీ పరీక్షలో వికసించి విద్యా కుసుమం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జగిత్యాల. పూర్వ విద్యార్థి 2021 లో డిగ్రీ ముగించుకుని పోటీ పరీక్షల వైపు ప్రయాణం ప్రారంభించిన జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం రామ్ లచ్చక్కపేట గ్రామం ఏఎస్సార్ తండాకు చెందినటువంటి గుగ్లవత్ బీమా నాయక్ కుమార్తె గుగ్లావత్ రాజమణి ఈ మధ్యనే జరిగినటువంటి తెలంగాణ గ్రామీణ బ్యాంకు రిక్రూట్మెంట్ లో అసిస్టెంట్ మేనేజర్ గా ఉద్యోగం సాధించి తన పట్టుదల నిరూపించుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంటరామకృష్ణ గారు ఈ ఉద్యోగం సాధించి ఎంతోమందికి స్ఫూర్తినిచ్చినటువంటి గుగ్లావత్ రాజమణి ని అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.తన సాధన వెనక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో పనిచేసినటువంటి అధ్యాపకుల కృషి మరువలేనిదని ఈ సమయంలో ఆమె గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ప్రమోద్ కుమార్, చంద్రయ్య, వరప్రసాద్,సంగీతారాణి, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని బంగారం అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**-జగిత్యాల లో స్వర్ణకారులు ఆందోళన**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణంలోని జువెలరీ షాప్ యజమానులు స్వర్ణకారులను ప్రజలను మోసం చేస్తూ నాణ్యతలేని బిస్కెట్ బంగారం అమ్ముతున్నారని,వారి పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ స్వర్ణకార వీధిలో దుకాణాలు బంద్ చేసి ఆందోళన నిర్వహించారు.

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**సత్తుపల్లి ఫిబ్రవరి 7 ప్రభాత వార్త :**

సత్తుపల్లి పట్టణం కిరాణా మర్చంట్ కళ్యాణ మండపం యందు శుక్రవారంజరిగిన పట్టణానికి చెందిన వెదుళ్ల వీరబాబు నాగమణి గార్ల కుమారుడు వివేకానంద పట్టణానికి చెందిన బజ్జూరి వెంకటేశ్వరరావు సుజాత లక్ష్మి గార్ల కుమార్తె అపూర్వ నిశ్చయతాంబూల వేడుకల్లో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర వెంకట వీరయ్య. వీరితోపాటు తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ కు సంపూడి మహేష్, కొత్తూరు ఉమా మహేష్ రావు , అంకం రాజు, నరకుళ్ళ శ్రీనివాసరావు, మరికంటి శ్రీనివాసరావు,చిల్లిపల్లి మాధవరావు, మరికంటి కృష్ణ, పాలకొల్లు మాధవరావు తదితరులున్నారు.

## రమణీయం గా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లో శుక్ర వారం నిత్య కళ్యాణం రమణీయం గా కొనసాగింది. ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు అనంతరం ఆరాధన సేవా కాలం నిత్యబలిహరణ తదితర పూజారి కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణ ధారణ యోక్త్రా ధారణ గావించి నిత్య కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా బేడ మండపంలో నిర్వహించారు

# పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త:

ప్రభుత్వ పశు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి కొమ్మెర మనీషా తెలిపారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా గొర్రెలకు పోచమ్మ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ మాట్లాడుతూ.. గొర్రెలకు వైరస్ వల్ల వచ్చే పోచమ్మ వ్యాధి సోకిన జీవాల్లో జ్వరం, కంటి, ముక్కు స్రావాలు, శ్వాస తీసుకోడంలో ఇబ్బంది, శరీరం అంత బొబ్బలు ఏర్పడి సరిగా మేత తీసుకోక జీవాలు నీరసించి చనిపోతాయన్నారు. ఈ వ్యాధి సోకిన జీవాల నుండి ఇతర జీవాలకు ప్రత్యక్షంగా వైరస్ సోకిన జంతువుల లాలాజలం, మూత్రం, మలంలో, చర్మ వచ్చే స్కాబ్స్, అలాగే కీటకాలు, ఈగల వల్ల వ్యాప్తి చెందుతుందని, వ్యాధి సోకిన జీవాలను వేరు చేసి లక్షణాలను బట్టి వైద్యం అందించాల్సి ఉంటుందన్నారు. కావున మూడు నెలల వయస్సు దాటిన అన్ని జీవాలకు టీకాలు వేయించాలని, షెడ్లను



శుభ్రంగా ఉంచడం, కీటకాలు ఈగలు రాకుండా పొగ వేయడం, పురుగుమందులను పిచికారీ చేయడం ద్వారా వ్యాధి రాకుండా అరికట్టవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



అంబేద్కర్ సతీమణి రమాబాయి జయంతి వేడుకలను ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రమాబాయి బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఎంతగానో సహాయ సహకారాలు అందించారని, సమాజంలో చైతన్యాన్ని నింపి, మహిళల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ రాజ్యాంగం రచించడంలో ఆమోదించడంలో ఆమె ఎన్నో సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు కుటుంబానికి కూడా దూరంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఉండేలా ధైర్యాన్ని నింపిందని తెలిపారు. అంబేద్కర్ ప్రతి అడుగు లో ఆమె అడుగు వేసి దేశానికోసం ఎంతగానో పాటుపడ్డారన్నారని, ప్రస్తుతం మహిళ లు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే రమాబాయి పాత్ర ఎంతగానో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, గోరువంతుల నారాయణ, మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు గురు మంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, నాయకులు సిరికొండ రాములు, కల్లూరి దేవయ్య, మోచి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు కరాటే శిక్షణ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కరాటే సెల్ఫ్ డిఫెన్స్ నేర్పిస్తూ విన్యాసాలు చేతుల మీదుగా బైక్ పోనివ్వడం జరిగింది. కరాటే ఫిట్నెస్ నేర్పిస్తూ ఇలాంటి విన్యాసాలు విద్యార్థుల మేరకు విన్యాసాలు చేయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ లక్ష్మీనరసయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## విలేఖరిని పరామర్శించిన మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్

ఓదెల ప్రభాతవార్త

ఓదెల మండల కేంద్రంలో ఓదెల మండల వార్త విలేకరి చెరుకు శంకరయ్య యొక్క తండ్రి చెరకు రాజవీరు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి రాజవీరు చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ అలాగే రాజవీరు భార్య లక్ష్మి కుమారులు వార్త విలేఖరి శంకరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వాస్, మహేష్, వీరస్వామి, పృథ్వీరాజ్ లతోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపినారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ మాజీ ఉప సర్పంచ్ తీర్థాల కుమార్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజ్ రమేష్ చెరుకు సదానందం సదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో నిరుపేద కటుంబానికి చెందిన ఉప్పుల కొమురయ్య కుమార్తె ఉప్పుల సాహిత్య వివాహనికి తాజా మాజీ జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ 5000/ రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే జూలపల్లి తాజా మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహా యాదవ్ 5000/ రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మేరుగు రమేశ్,సత్యం,ఉప్పుల తిరుపతి,దీకొండ ఆంజనేయులు, సాంబారి ఆంజనేయులు,మెరుగు కనకయ్య,రుద్ర రాజేశం,అందే రాజయ్య,నాయకులు కొమ్ము పోచాలు,బండి స్వామి,సిరికొండ కొముర్రన్న,కొప్పుల కుమార్,గౌస్ మహేష్ పాల్గొన్నారు.

## టిబి రహిత సమాజం కోసం కృషి చేయాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత ప్రభుత్వం చేపట్టిన టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిటిసి ఓ. రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో టిబి ముక్త్ గ్రామ పంచాయతి కార్యక్రమంలో భాగంగా ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతి కార్యదర్శిలకు టిబి ఫ్రీ గ్రామపంచాయతి కాన్సెప్ట్ పైన ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని అన్నారు. హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ జిల్లాను టిబి రహిత గ్రామాలుగా తయారు చేయడానికి మనం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్నూర్ పిహెచ్సి డాక్టర్ మధుకర్, హుజురాబాద్ ఎంపిడిఓ తూర్పాటి సునీత, హెచ్ఈవో వంజాల ప్రతాప్, ఎస్టిఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్, డిస్ట్రిక్ట్ లీడ్ ప్రభాకర్, ఎన్జిఈపి సిబ్బంది సుశాంత్, పంచాయతి కార్యదర్శులు, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## గంభీర్పూర్ సింగిల్ విండో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఏవో

కథలాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంభీర్ పూర్ సింగిల్ విండో కార్యాలయాన్ని ఏవో యోగిత శుక్రవారం ఆకస్మికతనికి నిర్వహించారు బిల్ బుక్స్ మరియు ఇతర ఫైల్స్ ను ఆమె పరిశీలించారు రిజిస్టర్ లో బ్యాలెన్స్ గోదాముల్లో బ్యాలెన్స్ మరియు స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ లో తేడా ఉన్నాయని గంబిపూర్ సింగిల్ విండో కార్యాలయంలో అందుబాటులో ఉన్నటువంటి యూరియా స్టాక్ మొత్తానికి స్టాఫ్ సేల్ వేసినట్లువివరాలను 15 రోజుల గడువులో సరిచేయాలని ఈ గడువులో సరి చేయని పక్షంలో రాతపూర్వకంగా పై అధికారులకు తెలిపి తగు చర్యలు తీసుకుంటామని ఏవో హెచ్చరించారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు నట్టల నివారణ మాత్రలు

### -మండల వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్ పల్లి మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో నేషనల్ డివామింగ్ డే (ఎన్ డి డి ) సందర్భంగా పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులందరికీ నట్టల నివారణ సంబంధించిన ఆల్బెండజోల్ మాత్రలు ఫిబ్రవరి 10 సోమవారం రోజున వేయబడునని మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు ముందుగా సమాచారం ఇచ్చి మాత్రలు వేయడానికి వస్తున్న ఏఎన్ఎం కార్యకర్తలు,ఆశ వర్కర్లు,అంగన్వాడి సిబ్బంది, హెల్త్ సిబ్బందికి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు సహకరించాలని అన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుని సన్మానించిన సురభి నవీన్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



నూతనంగా జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులుగా ఎన్నికయిన రాచకొండ యాదగిరి బాబు శుక్రవారం మేట్ పల్లిలోని వారి నివాసంలో శాలువాతో సన్మానించి అభినందించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారితోపాటు బీజేపీ మేట్ పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, బత్తుల శ్రీనివాస్ గుంటుక సదాశివ్ సొరపాక రమేష్ సడిగే మహేష్ గిన్నెల అశోక్ గుంటుక నాగరాజు రాజేందర్ సంచ రణధీర్ పోతుగంటి శీను చిట్యాల దాము ప్రశాంత్ సాయికుమార్ తిరుమల్ బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారతదేశంలో జన గణనతో పాటు కులగణన జరగాలి

### బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు పంతం రవి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



భారతదేశంలో జనగణనతో పాటు కుల గణన జరపాలని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావే శాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపాదికన స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలు జరపాలని కలెక్టరేట్ ఏవో కు బీ.సీ. హక్కుల సాధన సమితి జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పంతం రవి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోనున్న బిజెపి ప్రభుత్వము బీ.సీ.లను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తుందన్నారు . ఎన్నికలకు ముందు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఈ దేశంలోని ప్రజలందరికీ జాతి కుల వర్గ లింగ వివక్షత లేకుండా దేశ ప్రజలందరికీ సమానాత్వాన్ని సమాన హక్కులు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని విస్మరించిందని అన్నారు. దేశంలో ప్రస్తుతం రాష్ట్రంలో 50 గా ఉన్న బీసీల జీవన ప్రమాణాలు మెరుగు పడకుండా ఎప్పుడు దేశ అభివృద్ధి జరగదు అన్నారు . ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటరీ సమావేశాలలో జనగనలతో పాటు కులగనన జరపాలన్నారు. పార్లమెంటు సమావేశాల్లోనే బీసీలకు 50 చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరిచి కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బడ్జెట్లో నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించాలనారు. బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్జ వేణు సోమ నాగరాజు గాజుల లింగం కొంక విజయ్ తదితరులు పాల్గొన్నారు .

## సిరిసిల్ల వార్త

## కేటీఆర్ కేకే ల ఆత్మీయ పలకరింపు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాజకీయపరంగా అనునిత్యం విమర్శించుకోవడం ఆరోపించుకోవడం సహజం కాబోలు. పార్టీలపరంగా ఒక్కొక్కరు విమర్శ ప్రతి విమర్శలు ఆరోపించుకునే ఎమ్మెల్యే కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలు ఆత్మీయంగా పలకరించుకోవడం పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు. గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ మహంకాళి విగ్రహ ప్రతిష్ట గజ స్థంభ ప్రతిష్ట మహోత్సవానికి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు హాజరయ్యారు. మహోత్సవ వేడుకలలో ఒకరినొకరు ఎదురుగా కాగా కేటీఆర్ కేకే ల భుజము తట్టి ఆప్యాయంగా పలకరించుకున్నారు. రాజకీయపరంగా విమర్శించుకునే ఇద్దరు నేతలు ఎదురెదురుగా ఆత్మీయంగా పలకరించుకోవడం అక్కడున్నవారు విస్తుపోయారు

## వినియోగదారుల సమస్యలు పరిష్కరిస్తాం

ప్రభాతవార్త , ఇల్లంతకుంట:

మండలంలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్ ఈ నారాయణ పేర్కొన్నారు . మండలంలోని ఆర్య వైశ్య భవన్ లో శుక్రవారం జరిగిన పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడారు . విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికలో 15 మంది వినియోగదారుల నుండి వివిధ సమస్యల పై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు . రేపాకలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్య ను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు . తక్షణమే ఫిర్యాదుల పరిష్కారం చేపట్టాలని సెస్ అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో సభ్యులు రామకృష్ణ , కిషన్ , రాజాగౌడ్ , ఏ ఈ నగేష్ , విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు .

## సంతోషిమాత ఆలయంలో మణిద్వీప వర్ణన పారాయణం

### -అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన 150 మంది సుహాసినిలు

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సంతోషిమాత ఆలయంలో మాఘమాసము శ్యామల నవరాత్రి ఆఖరి రోజు ఉత్సవాలను పురస్కరించుకొని 150 మంది సుహాసినిలతో మణిద్వీప వర్ణన పారాయణం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి,మొక్కులు సమర్పించారు.అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు లగిశెట్టి శ్రీనివాస్,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండల కేంద్రములో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయం లో స్వామివారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమములో స్థానిక ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ శుక్రవారం పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప ఆలయ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. గత వారం రోజులుగా సాగిన స్వామివారి పూజా కార్యక్రమాలలో మండల వాసులే కాకుండా పక్క జిల్లాల నుండి అనేక మంది భక్తులు స్వామివారి ని దర్శించుకున్నారు . ఈ కార్యక్రమంలో గురుస్వాములు, వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములతో విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగిందన్నారు .స్వామి వారి కృప మండల ప్రజలపై ఉండాలని కోరుకున్నానని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో గురు స్వాములు , ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## బీసీ సాధికారిత సంఘం మండల అధ్యక్షునిగా రామ గౌడ్

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల బిసి సాధికారిత సంఘం అధ్యక్షునిగా కందుకూరి రామ గౌడ్ నియామకమయ్యారు.ఈ మేరకు రామా గౌడ్ కు నియకా పత్రాన్ని బిసి సాధికారిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ ,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ లు అందజేశారు.ఈ సందర్భంగా రామ గౌడ్ మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవం,ఆశయాలు,సిద్ధాంతాలు డిమాండ్ల సాధనకు అరవిల కృషి చేస్తానని పేర్కొన్నారు.తన నియమాకానికి సహకరించిన కొండా దేవయ్య,పొలాస నరేందర్,గాజుల బాలయ్య,తీగల శేఖర్,పడగల మానస రాజు,గజ బింకార్ రాజన్న,అంకారపు రవీందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి (చింతలకుంటపల్లి) లో నిర్మించబోయే ఫంక్షన్ హాల్ కోసం స్థానిక ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు . గడ్డం శశిధర్ రెడ్డి తల్లి దివంగత గడ్డం భూలక్ష్మి స్మారకార్థం నిర్మించతల పెట్టిన ఫంక్షన్ హాల్ కు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం శశిధర్ రెడ్డి కుటుంబ సభ్యులతోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూంపల్లి రాఘవ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఉట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, అంతగిరి వినయ్ కుమార్, పసుల వెంకటి, మామిడి సంజీవ్, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలకేంద్రంలో నిర్మించిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయ ఆవరణలో అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా మజ్జిగ అందించారు . ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ అధ్యక్షులు అల్లాడి ఆనంద్ శర్మ, ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు, కోశాధికారి మొగిల్ల బాబు, పీఆర్వో బండారి నర్సయ్య, మీడియా ఇంచార్జ్, దయ్యాల సురేష్, అలయన్స్ క్లబ్ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట రమాబాయి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దోశల ఉపేందర్, లక్కం బాబు, జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, జీడి బాల్ కుమార్, దోసల సురేందర్, దాసరి స్వామి, గాదం నారాయణ, లక్కం నాంపల్లి, మద్దెల రమేష్, ప్రభాకర్, కడారి సురేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సాధికారత సంఘం అధ్యక్షుడుగా రాజశేఖర్ గౌడ్

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



బిసి సాధికారత సంఘం మండల అధ్యక్షునిగా గజ్జెల రాజ శేఖర్ గౌడ్ శుక్రవారం ఏకగ్రీవంగా నియమితులయ్యారు .మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన రాజ శేఖర్ గౌడ్ బిసి కులాలకు చేసిన సేవకు గుర్తింపుగా నియామకం చేశారు . బిసి సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య ,జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు .ప్రధాన కార్యదర్శి గా ఎండ్ర చందన్ ను నియమించారు . బిసి ల అభ్యున్నతికి కృషి చేస్తానని అధ్యక్షుడు తెలిపారు .తరాల నుండి వెనుకబడిన కులాలు అన్ని రకాలుగా నష్టపోతున్నారని వారి ఆశయ సాధనకు పాటు పడతానని అన్నారు .

# నరసింహ స్వామి నీ జాతరకు వచ్చే భక్తులకు భద్రతేది..?

-ప్రమాదకరంగా జాతరకు వచ్చే ఘాటు రోడ్డు
-రోడ్డుకు ఇరువైపులా కయ్యలు..
-ఆదా మరిస్తే అనంత లోకాలకే..
-పట్టించుకునే నాధుడే లేడా..?
-రోడ్డు మరమ్మత్తులు చేపించాలని కోరుతున్న బీర్పూర్ మండల ప్రజలు

ప్రభాత వార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ఘనంగా ప్రారంభమైనవి. ఎన్నో రోజుల నుండి బీర్పూర్ మండలానికి వచ్చే ఘాటు రోడ్డు మార్గం ప్రమాదకరంగా ఉన్నప్పటికీ పట్టించుకునే అధికారులే కనిపించడం లేదని బీర్పూర్ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. నరసింహస్వామి నీ జాతరకు వచ్చే భక్తులకు భద్రత ఏది అని దేవుని ప్రశ్నించే దిక్కులేని స్థితి బీర్పూర్ మండలంలో ఉందని ప్రజలు చర్చించుకుంటున్నరు. వివరాల్లోకి వెళితే బీర్పూర్ గుట్ట పైనుండి వచ్చే ఘాట్ రోడ్డుకు ఇరువైపులా కయ్యలు పడి మట్టి కొట్టుకపోయి ప్రమాదకరంగా కనిపిస్తుంది. ఒకేసారి ఘాట్ రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు వచ్చినట్లయితే ఏదో ఒక వాహనం ప్రమాదంలో పడే అవకాశం ఉన్నది. ఎదురెదురు వాహనాలు పక్కకు జరిగే అవకాశం లేకుండా కయ్యలు పడిన రోడ్డు ఉండటం వలన ఏదైనా వాహనం పక్కకు జరుగుతే బోల్తాపడి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ప్రజలు తెలుపుతున్నారు. ఎన్నో రోజులుగా ఈ సమస్య తెలెత్తుతున్న ఇంతవరకు ఏ అధికారి పట్టించుకున్న వారే లేరని ఈ విషయం పైన రోడ్డు భద్రత అధికారులు ఎందుకు ఇంత అశ్రద్ధగా ఉన్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. 12 రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్స వాలకు భక్తులు తండోపతండాలుగా జగిత్యాల జిల్లా నుండి ఇదే మార్గాన తరలి వస్తారు. భక్తులకు ఎటువంటి ప్రమాదాలు జరగకముందే రోడ్డు భవనాల అధికారులు రోడ్డుకు సంబంధించిన గత కాంట్రాక్టర్లు కనీసం ఈ జాతర సమయంలోనైనా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఘాటు రోడ్డుకు ఇరువైపులా ఏర్పడిన కయ్యలను పూడ్చి కమాన్ నుండి రోడ్డు మార్గంలో కొంత దూరం వరకు ఏర్పడిన బొందలను రోడ్డు మరమ్మతులు చేయించి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ విషయం పైన జిల్లా కలెక్టర్, రోడ్డు భావనాల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి దాల్చి ఎటువంటి ప్రమాదాలు జరగకముందే జాతర కంటే ముందుగా తగిన మరమ్మత్తులు చేపించి ప్రజల



భద్రతకు తోడ్పడగలరని బీర్పూర్ మండల ప్రజలు వేడుకుంటున్నారు. ఘాటు రోడ్డు మరమ్మత్తుల గురించి ఆర్ అండ్ బి ఏఈ రాజేందర్ వివరణ కోరగా స్పందిస్తూ. ఘాట్ రోడ్డు మరమ్మత్తుల గురించి రోడ్డు కాంట్రాక్టర్కు తెలియపరచినమని సాధ్యమైనంత తొందరగా మరమ్మత్తులు పూర్తి చేస్తామని వీలైతే ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ తరఫున జాతరకు సంబంధించి తాత్కాలిక రోడ్డు మరమ్మతులైన తొందరలో చేపిస్తామని తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఎఆర్ విభాగం సమర్ధవంతంగా పని చేస్తోంది

-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
-ఘనంగా సాయుధ బలగాల డీ మొబ్కిలెజేషన్ పరేడ్
-కవాతు ప్రాంగణం సెల్యూట్ బేస్‌ను ఆవిష్కరించిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:





శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాల తోపాటు ఆర్ విభాగం కూడా ఎంతో సమర్ధవంతంగా పని చేస్తోందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా పునరుద్దరణ చేసిన అర్మడ్ అధికారుల కార్యాలయాలు, సిబ్బంది బ్యారక్, ఎంటిఓ ఆఫీస్ వద్ద పోలీస్ వాహనాలు వాటర్ సర్వీస్ కోసం ఏర్పాటు చేసిన సర్వీసింగ్ పాయింట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపి ఎం.శ్రీనివాస్ హాజరు కాగా, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు స్వాగతం పలికారు. అనంతరం సిపి నూతనంగా పునరుద్ధరణ చేసిన ఎంటిఓ ఆఫీస్, ఆర్ఐ అడ్మిన్, ఆర్ఐ హోం గార్డ్స్ ఆఫీస్, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన నూతన బ్యారక్, బాత్ రూమ్స్, పరేడ్ గ్రౌండ్‌లో సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందో బస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. అనంతరం కమీషనరేట్ పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో 15 రోజుల పాటు సాగిన కమీషనరేట్ అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబ్కిలెజేషన్ ముగింపు కార్యక్రమంలో పోలీస్ కవాతులో సిపి ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా కమీషనరేట్ ఆర్మ్డ్ సిబ్బంది నుండి సిపి గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్‌కు ఆర్ఐ అడ్మిన్ దామోదర్ ప్లటూన్ కమాండర్‌గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఢీ మొబ్కిలెజేషన్ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్నారని ఎఆర్ ఎసిపి ప్రతాప్ సిపికి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, ట్రాఫిక్ ఎసిపి జానీ నరసింహులు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ఇన్‌స్పెక్టర్లు, సిఐలు, సిపిఓ సిబ్బంది, వివిధ వింగ్స్ అధికారులు, సిబ్బంది, ఎఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డైరీ, టెక్స్ టైల్ రంగాలలో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త:

డైరీ, టెక్స్ టైల్ రంగాలలో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా సమీకృత కార్యాల యంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ లెవెల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా నుంచి ఎగుమతి చేసేందుకు వీలుగా అవకాశం ఉన్న 2,3 ఉత్పత్తులను గుర్తించి వాటిని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. నాబార్డ్, ఎం.ఎస్.ఎం.ఈ లు, జాతీయ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు తో సమన్వయం చేసుకుంటూ పాల ఉత్పత్తులు, సిరిసిల్ల బ్రాండ్ తో వస్త్రాలు తయారు చేసే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. వీటికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో యాక్టివ్ గా ఉన్న ఎఫ్.పి.ఓ లకు ఎక్కువ మార్కెటింగ్ అందేలా చూడాలని అన్నారు. మన దగ్గర ఉన్న వస్త్ర పరిశ్రమ నుంచి ఎగుమతులు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. టెక్స్ టైల్ రంగంలో ప్రపంచంలో ఎక్కడ ఎంత మేర డిమాండ్ ఉంది, ఎటువంటి వస్త్ర ఉత్పత్తులు ఎగుమతి చేయవచ్చు వంటి వివరాలను పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో కే.వి.ఎస్. శైలజా, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.రవీందర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ , టెక్స్టైల్ ఏ.డి సాగర్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ టి.ఎన్.మల్లి ఖార్జున్, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు టి.హనమంతు, ఎం.ఏ. భారతి, సంబంధిత అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈ నెల 10న జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 10న జిల్లాలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాలలో, పాఠశాలల్లో, కళాశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. 1 నుండి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం భారతదేశంలో రక్తహీనత 67.1శాతం మంది పిల్లల్లో ఉందని తెలిపారు. నులిపురుగులు, కొంకి పురుగులు పిల్లలకు సోకడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడుతుందని, అందుకే పిల్లలలో రక్తహీనత నివారించడానికి జాతీయ అనీమియా ముక్త్ భారత్‌లో భాగంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. పిల్లల్లో నులి పురుగులు సంక్రమించే విధానం, నివారణ చర్యల గురించి వివరించారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

-విద్యార్థినుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ
-రామగుండం ఎస్సీ బాలికల గురుకులంలో క్వెట్ హాల్ట్

గోదావరిఖని, ప్రభాతవార్త:





విద్యార్థులు హస్టల్‌లో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకోవాలని అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ రామగుండం ఎస్సీ బాలికల గురుకులంలో క్వెట్ హాల్ట్ నిర్వహించారు. ఎస్సీ బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాల నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఆ ఆదేశాల మేరకు బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో క్వెట్ హాల్ట్ కార్యక్రమాన్ని పెద్దపల్లిలో చేపట్టడం జరిగిందని అన్నారు. రామగుండం ఎ బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారమిత విద్యార్థులకు ప్రతిభ అవార్డులు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

తమిళనాడులో జరిగిన జాతీయ స్థాయి డైమండ్ జూబ్లీ జంబూరి క్యాంపులో ఐదుగురు స్కౌట్స్ అండ్ గైడ్స్ విధ్యార్థులు పాల్గొని అద్భుత ప్రదర్శన చేశారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్



తెలిపారు. జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో భాగంగా కరీంనగర్ పారమిత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న టి. సాయి వైష్ణవి, కె. శ్రేష్ట ,ఎనిమిదవ తరగతి చదువుతున్న టి. వైష్ణవి, ఎస్. వర్షిత్, ఎస్. ధనుష్ విధ్యార్థులు గైడ్ కెప్టెన్ ఆద్వర్యంలో తమిళనాడు లో జరిగిన క్యాంపుకు ఎంపిక కావడం జరిగింది. అందులో భాగంగా వారం రోజలపాటు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యాలు, బి. పి. ఎక్సర్సయిజ్, క్యాంప్ క్రాఫ్ట్, రంగవల్లి, శారీరక సామర్థ్య పరీక్షలు మొదలగు పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో పాల్గొని విజయాలు సాధించిన విద్యార్థులకు పాఠశాలలో జరిగిన అభినందన సభలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేసి, అభినందించారు. జంబూరి క్యాంపులో పాల్గొన్న పారమిత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు, హనుమంతరావు, ప్రశాంత్, కవిత, గైడ్ కెప్టెన్ రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లోని తెలంగాణ స్కిల్స్,నాలెడ్జ్ సెంటర్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి



ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు కళాశాలకు సంబంధించిన విద్యార్థినిలు,ఇతర కళాశాలలకు సంబంధించిన విద్యార్థినులు హాజరయ్యారు. ఈ డ్రైవ్ లో యాక్సిస్ బ్యాంక్ , వేంకటేశ్వర అసోసియేట్స్, రిలయన్స్ నిప్పో లైఫ్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల వారు ఇంటర్వ్యూలు లు నిర్వహించారు. ఈ డ్రైవ్ లో సుమారుగా 400కి పైగా అభ్యర్థులు పాల్గోన్నారు. వారు వివిధ దశలలో వారి ప్రతిభను కనబరిచి వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించారు. మరికొందరు అభ్యర్థులు షార్ట్ లిస్ట్ అయ్యారు. ఎంపికైన అభ్యర్థులకి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.వరలక్ష్మి, టియస్ కెసి కోఆర్డినేటర్ డాక్టర్ డి. శ్రీనివాస్ నియామక పత్రాలను అందజేశారు.

# బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

కరీంనగర్ పట్టణంలో శ్రీవేంకటేశ్వర స్వామి వారి అష్టమ (8వ) వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శ్రీవేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామి వారి కళ్యాణంలో సతీసమేతంగా పాల్గొని, స్వామి వారికి పట్టు వస్త్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్పించారు...



# మహాత్మానగర్ లో సామూహిక అక్షరాభ్యాసం

*తిమ్మాపూర్, ప్రభాత వార్త*

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 25 మంది పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి, బాలింతలు, గర్భిణీ మహిళలకు అవగాహన కార్యక్రమం




నిర్వహించారు.కరీంనగర్ రూరల్ సిడిపిఓ శ్రీమతి ఈ కార్యక్రమంలో పాల్గొని, బాలికల పట్ల వివక్షత చూపరాదని సూచించారు. అలాగే, లింగ నిర్ధారణ పరీక్షల కోసం ఒత్తిడి తీసుకుంటే 1098 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం గురించి అవగాహన కల్పించారు. అలాగే, ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, వృద్ధుల హెల్ప్ లైన్ 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత పోషణ అభియాన్ ప్రణీత అంగన్వాడీ టీచర్లు, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ని అలుగునూర్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో శుక్రవారం కళాశాల ప్రధానాచార్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, టి .శివప్రసాద్



కళాశాల సూపరింటెండెంట్ జి. శ్రీనివాస్ ఆధ్వర్యములో ప్రాజెక్ట్ రెస్క్యూప ఇండియా ఫౌండేషన్ వారు మానవ అక్రమ రవాణా గురించి విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భముగా ప్రాజెక్ట్ రెస్క్యూప తెలంగాణ రిప్రెసెంటేటివ్ ఏ . ఆనంద్ కుమార్ (కౌన్సిలర్ రిజిస్టర్) ముఖ్య అతిధి గా విచ్చేసి నేటి సమాజములో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి మానవ అక్రమ రవాణా గురించి ప్రపంచ వ్యాప్తముగా జరుగుతున్న మానవ నష్టం గురించి అధిగమించవలసిన సూచనలను గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మాలలె టార్గెట్ హ ?

## న్యాయబాధంగా పోరాటం చేస్తాం ..

## మేడి అంజయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

## జాతీయ మాలమహానాడు తెలంగాణా ఓది వర్గీకరణ ఏకపక్షంగా జరిగింది

*తిమ్మాపూర్, ప్రభాత వార్త : .*

.ఇటీవల అసెంబ్లీ లో ఆమోదించిన ఓది వర్గీకరణ అంశం పూర్తిగా అశాస్త్రీయమైనదని, సూప్రీంకోర్ట్ తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ చేపట్టారని మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి అండగ నిలబడిన మాలలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని వాపోయారు, వర్గీకరణకు పూర్తిగా మద్దతిచ్చిన బిజేపి ప్రభుత్వం తమ రాష్ట్రాలలో ఎందుకు వర్గీకరణ అమలు చేయడం లేదని ప్రశ్నించారు, ఈ విషయం నాటి నుండి నేటి వరకు మా తాత ముత్తాతల పార్టీ కాంగ్రెస్ పార్టీ మాలల కాంగ్రెస్ పార్టీని వదిలే ప్రసక్తి లేదు. బాబా సాహెబ్అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాటం చేస్తాం 2024 జనాభా ప్రతిపదికన వర్గీకరణ ఐతే 341 జిఓ ద్వారా పార్లమెంట్లో దేశ వ్యాప్తమైన వర్గీకరణ చేస్తే మాలలు న్యాయ బాధం అని అనుకుంటారు. వర్గీకరణ ప్రక్రియ 2011 జనాభా లెక్కల ప్రకారం జరగడమే శాస్త్రీయం కాదని అన్నారు. మాలల జనాభా ను పూర్తిగా తక్కువ చేసి చూపించారని అన్నారు.దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మాలలు మరింత పోరాటాలకు రోడ్ల మీదకు రావాలని అన్నారు. రాష్ట్రం లో మాలలు కాంగ్రెస్ గెలుపు కోసం రాహుల్ గాంధీ యొక్క పాదయాత్ర కు నీరాజనం పలికిన మాలలకు ఇచ్చే బహుమతి ఇదేనా మాలలు కాంగ్రెస్ పార్టీని వదలరు నాయబద్ధం ఇన పోరాటానికి సిద్ధం మాలల జనాభాను పూర్తిగా తక్కువ చేసి చూపించారని అన్నారు. దీనిపై న్యాయపోరాటానికి సిద్ధం గా ఉంటామని తెలిపారు. మాలలు మరింత పోరాటానికి రోడ్ల పై కి రావాలని అన్నారు. మాలమహానాడు గా మాలలకు జరుగుతున్న అన్యాయంపై గడప గడపకు వెళ్ళి పోరాట చైతన్యాన్ని నింపుతామని అన్నారు.

# పిల్లలకు తల్లులకు పౌష్టికాహారం అందించాలి

## ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అరుణ

*శంకరపట్నం, ప్రభాతవా*

శంకరపట్నం మండల పరిధిలోని ఎరడపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ మాట్లాడుతూ కేంద్రాల్లో పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు బరువు ఎత్తును ప్రతినెల పరీక్షించాలని బరువు ఎత్తు తక్కువగా ఉన్న పిల్లలకు పిహెచ్సిలో పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శోభ,స్వరూప,సుభద్ర,ఏఎన్ఎం,ఆశా,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా భారీ మెజారిటీ తో గెలిచి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకంతో టికెట్ కేటాయించిన కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదములు తెలియజేశారు. కాంగ్రెస్ నమ్మకాన్ని నిలబెడతానని చెప్పారు. ఫిబ్రవరి 10వ తేదీన రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నానని తెలిపారు. భారీ ఎత్తున ర్యాలీ చేపట్టబోతున్నామని చెప్పారు. అనతి కాలంలోనే కాంగ్రెస్ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించిందని కొనియాడారు.పార్టీ పథకాలతోపాటుగా,తన స్వంత నవరత్నాలు పేరిట మేనిఫెస్టోతో పట్టభద్రుల వద్దకు చేరుకోబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు, సన్నిహితులు పాల్గొన్నారు..



# కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కి రూ. 1.5 కోట్ల నిధులు మంజూరు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ రాష్ట్ర మార్కెటింగ్ విభాగం నుండి రూ. 1.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. మార్కెట్ గతంలో ఉప మార్కెట్ యార్డ్ 2023 లో పూర్తి స్థాయి మార్కెట్ గా మారింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వర్ణ సదానందం చేతుల మీదుగా చైర్మన్ రూప్సీ రాణి రవీందర్ కు ఈ నిధులను అప్పగించారు. కమలాపూర్ మార్కెట్ పాలక మండలి ప్రణవ్ బాబు తన ప్రయత్నాలకు కృతజ్ఞతలు తెలిపింది. సబ్ మార్కెట్ యార్డుగా ఉండబడిన కమలాపూర్ మార్కెట్ 2023 వ సంవత్సరంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నుండి విడిపోయి పూర్తిస్థాయి మార్కెట్ గా అవతరించిన తర్వాత విభజన హామీలలో భాగంగా రాష్ట్ర మార్కెటింగ్ శాఖ నుండి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కు ఒక కోటి 50 లక్షల నిధులు రావలసి ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిధులు రాబట్టుటకు ఎలాంటి ప్రయత్నం చేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేయడం జరిగింది. కమలాపూర్ మార్కెట్ కు నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన తర్వాత మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం రూప్సీ రాణి రవీందర్, పాలకవర్గం అట్టి నిధులు ఇప్పించుట కోసం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ని అభ్యర్థించగా ప్రణవ్ బాబు శ్రద్ధ తీసుకుని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో మాట్లాడి ఒక కోటి 50 లక్షల నిధులను బై ఫర్ కేషన్ ఒప్పందం ప్రకారం శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ నుండి చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం చేతుల మీదుగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం రూప్సీ రాణి రవీందర్ లకు చెక్కు రూపంలో అందించారు. కమలాపూర్ మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం చొరవ తీసుకుని ఇట్టి నిధులు ఇప్పించిన వొడితల ప్రణవ్ బాబు కి, జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం కి, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం రూప్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి నిధులను నిబంధనలకు లోబడి మార్కెట్ అభివృద్ధి కోసం వినియోగించడం జరుగుతుందని చైర్మన్ రూప్సీ రాణి రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కార్యదర్శి మల్లేశం, వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్ రాజేశ్వరరావు, కమలాపూర్ మార్కెట్ కార్యదర్శి రాజు, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్, జనగాని శివకృష్ణ, ఆకినపెల్లి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



## పిఎం శ్రీ పథకం కింద ఎడ్యుకేషన్ టూర్

### - ఆకట్టుకున్న తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

కమలాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ మోడల్ పాఠశాల విద్యార్థులు పిఎం శ్రీ పథకం కింద విద్యా పర్యటనను ప్రారంభించారు. విద్యార్థులు కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్, రామప్ప టెంపుల్, మేడారంలోని గిరిజన మ్యూజియాన్ని సందర్శించారు. ఈ పర్యటన విద్యార్థులకు వారి సాధారణ పాఠ్యాంశాలకు మించి అభ్యాస అనుభవాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని ప్రిన్సిపాల్ జె. అనిత తెలిపారు. కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులు పిఎం శ్రీ పథకంలో భాగంగా ఎక్స్ పోజర్ విజిట్ లో భాగంగా విజ్ఞాన విహార యాత్రకు తరలి వెళ్ళడం జరిగింది. గురువారం పాఠశాల నుండి బయలు దేరి కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కెటిటిపి) ను సందర్శించి వాటి గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. తరువాత ప్రపంచ ప్రసిద్ధి గాంచిన చారిత్రక ప్రదేశం గా గుర్తించబడిన రామప్ప దేవాలయాన్ని దర్శించి అక్కడ శిల్ప నైపుణ్యాలను, కాకతీయుల కళావైభవాన్ని ప్రత్యక్షంగా చూడగలిగారు. అటు పిమ్మట మేడారంలోని గిరిజన మ్యూజియంను దేవతలయిన సమ్మక్క - సారలమ్మ లను దర్శించి వారి వీరగాధలను తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాల విద్య ద్వారానే కాకుండా ఇలాంటి క్షేత్ర పర్యటనలతో మరింత జ్ఞాన సముపార్జన పొందవచ్చని ప్రిన్సిపల్ జి. అనిత పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని పిఎం శ్రీ పథకం ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి అంబేద్కర్ లండన్ లో చదువుకునే రోజుల్లో తను కూలి పనులు చేసి కష్టపడి సంపాదించిన డబ్బులను అంబేద్కర్ కు పంపించి అండగా నిలిచారని, ఆమె ఆశయాలను దళిత బహుజనులందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ ఖాలిక్ హుస్సేన్, పూలే జయంతి కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, స్వామి రెడ్డి, సొల్లు బాబు, సొల్లు సునీత, వేల్పుల రత్నం, విష్ణుదాస్ గోపాలరావు, తులసి లక్ష్మణమూర్తి, డాక్టర్ తడికమల్ల శేఖర్, పాక సతీష్, మట్టెల తిరుపతి, వేల్పుల ప్రభాకర్, బొడ్డు ఐలయ్య, మోరె సతీష్, రామ్ రాజేశ్వర్, ఇల్లందుల సమ్మయ్య, దాట్ల ప్రభాకర్, మేకల మొగిలి, కింసారపు తిరుపతి, మంద రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొని వ్యక్తి మృతి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామం వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం కోరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.... ఇల్లందకుంట గ్రామానికి చెందిన పెద్ది భాస్కర్ అనే వ్యక్తి పెద్దపల్లిలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ తిరిగి స్వగ్రామమైన ఇల్లందకుంటకు వస్తుండగా మార్గమధ్యంలో కోరపల్లి గ్రామంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ను వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య వర్షిని, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భాస్కర్ మృతితో ఇల్లందకుంట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట సిఐ వరంగంటి రవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు

## ప్రమాదకరంగా మారిన మ్యాన్ హోల్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల సమీపంలోని కూడలి వద్ద గల రోడ్డు మధ్యలో ఉన్న మ్యాన్ హోల్ పైకప్పు శిథిలమై ప్రమాదకరంగా మారిందని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ సిబ్బంది భారీకేడ్ ను రక్షణగా పెట్టి చేతులు దులుపుకున్నారని వారు ఆరోపించారు. నెలలు గడుస్తున్న నూతన పైకప్పు అమర్చడంలో మున్సిపల్ అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రాత్రి, పగలు రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని స్థానిక ప్రజలు, వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే నూతన పైకప్పు అమర్చి సమస్యను పరిష్కరించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ కు ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## లోటస్ పాండ్ పాఠశాల ముందు విద్యార్థి సంఘం నాయకుల ఆందోళన

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:




జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని శుక్రవారం పాఠశాల ముందు విద్యార్థి సంఘం నాయకులు ఆందోళనకు దిగారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రైవేటు విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థి తల్లిదండ్రులు కంప్లైంట్ మేరకు విద్యార్థి సంఘాలు స్కూల్ యజమాన్యాన్ని అడగగా వారితో దురుసుగా ప్రవర్తించారని, ఇష్టానుసారంగా మాట్లాడుతూ విద్యార్థి సంఘాలపై కేసు పెట్టాలని పోలీసులతో విద్యార్థి సంఘాలను బెదిరిస్తూ రాజకీయ వ్యవస్థను స్కూల్ పై తీసుకొచ్చి స్కూల్ వ్యవస్థ భ్రష్టు పట్టిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులను పాఠశాల యాజమాన్యం బెదిరింపుల గురి చేసినట్లు తెలిపారు. విద్యార్థి సంఘాలు లోటస్ పాండ్ స్కూల్ ముందు నిరసనకు దిగి ఆందోళన చేపట్టారు. దీనిపై లోటస్ పాండ్ యజమాన్యం పోలీసులకు 100 డయల్ చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థి సంఘాలని అదుపులోకి తీసుకున్నారు. ఆనంతరం యాజమాన్యాన్ని పోలీస్ స్టేషన్ కు పిలిపించగా యజమాన్యం విద్యార్థి సంఘాలకు క్షమాపణ కోరారు. విద్యార్థి సంఘాలు మాట్లాడుతూ ఇలా అధిక ఫీజులు వసూలు చేస్తే ఊరుకునేది లేదని, మళ్లీ పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏదైతే విద్యార్థి తల్లిదండ్రుల వద్ద రూ. 10 వేలు అధిక ఫీజు తీసుకున్నారో విద్యార్థి తండ్రికి తిరిగి ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థి సంఘాల పోరాటం విద్యార్థుల తల్లిదండ్రులకు దక్కుతుందని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.

## టిబి ఫ్రీ గ్రామాలుగా మార్చడానికి కృషి చేయాలి

### -- ఇంచార్జీ ఎంపిడివో వెంకటేశ్వర్లు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



టిబి ఫ్రీ గ్రామాలుగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జమ్మికుంట ఇంచార్జీ ఎంపిడివో వెంకటేశ్వర్లు అన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని టిబి ముక్త్ గ్రామపంచాయతీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు టిబి ఫ్రీ గ్రామపంచాయతీ కాన్సెప్ట్ పైన ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జీ ఎంపిడిఓ బి. వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో అందరూ ఈ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలను టిబి ఫ్రీ గ్రామాలుగా మార్చడానికి అందరి సహాయ సహకారాలు ఎంతైనా అవసరం ఉందని తెలిపారు. ఇదే విధంగా ప్రతి మండలంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసి వారి ద్వారా టిబి ఫ్రీ పంచాయతీలుగా చేయడానికి కృషి చేస్తామని ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రతినిధి ప్రభాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజర్ సురేందర్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఎస్టిఎస్ దేవేందర్ రెడ్డి, ఎస్టిఎల్ ఎస్. కిరణ్, కమ్యూనిటి కో ఆర్డినేటర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చందాల కోసం జెలుకెళ్లిన చరిత్ర రాజిరెడ్డిది

**ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహా రెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



కార్మికుల హక్కుల కోసం, వేజ్ బోర్డు పెంపు కోసం జైలుకెళ్ళిన ఘనత జనక్ ప్రసాద్‌దయితే, కార్మికుల కష్టార్జితంతో సభ్యత్వం వసూలు చేసి పంచుకునే క్రమంలో గొడవ్కలై జైలుకెళ్ళిన ఘనత రాజిరెడ్డిదని ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహ రెడ్డి విమర్శించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉండి సింగరేణిలో అన్ని పదవులు అనుభవించి ప్రభుత్వం పోయిన 24 గంటల్లోనే రాజీనామా చేసిన నాయకులు కార్మిక పక్షపాతి, కార్మికుల కోసం నిరంతరం కొట్లాడే వ్యక్తి, 40 ఏళ్లు కార్మిక రంగంలో పనిచేస్తున్న జనక్ ప్రసాద్ గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. రాబోయే యూనియన్ ఎలక్షన్‌లో గెలుపు తథ్యమన్న మిర్యాల రాజిరెడ్డి గత ఎన్నికల్లో మీకు ఎన్ని ఓట్లు పోల్ అయ్యాయో... కార్మికులు ఎలా బొంద పెట్టారు... మీ యూనియన్ నాయకుల వల్ల కోల్ బెల్ట్‌లో టిఆర్ఎస్‌కు ఒక్క స్కీటైన గెలిచిందా చెప్పాలని ప్రశ్నించారు. మొన్నటిదాకా టిఆర్ఎస్, టిబిజికెఎస్‌లో అనేక పదవులు అనుభవించిన నాయకులు, పార్టీ ఓడిపోగానే 24 గంటలు తిరగకుండా యూనియన్‌ని కష్టకాలంలో వదిలేసి చేతులు దులుపుకున్న నాయకులు మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టియుసి యూనియన్‌లో జాయిన్ అవ్వడానికి ప్రయత్నం చేసిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. అధికారంలో లేకున్నా కార్మికుల పక్షాన కొట్లాడిన ఘనత జనక్ ప్రసాద్ అని, వారి పోరాట పటిమ గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన మండలి చైర్మన్ పదవీ ఇచ్చి గౌరవించిందని, కార్మికుల కోసం పోరాడే నాయకుడిపై ఇష్టానుసారంగా మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి నాయకులు సదానందం, లక్ష్మిపతి గడ్, శేషారత్నం, చైటెసన్ శ్రీనివాస్, గడ్డం కృష్ణ, నవీన్, సాయి, తాటి రాజయ్య, బర్ల మనోహర్, తాటికొండ అంజయ్య, పూసాల శ్రీనివాస్, లగిసెట్టి ఆంజనేయులు, రవి, బాపు, రమేష్, రాజమోళి, కుమార్ తదితరులున్నారు.

# అన్యాయంగా పడుతున్న భారం తొలగించి సరైన పరిష్కార మార్గం చూపాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణిలో ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని, గత మూడు సంవత్సరాలలో అధికంగా చెల్లించిన ఆదాయపన్ను (టిడిఎస్) మొత్తాన్ని రీఫండ్‌గా పొందినందుకు, కంపెనీ పరిపాలన విభాగం వారిపై ఒత్తిడి తెస్తోందని, ఇటీవల ఉద్యోగులకు పంపిన లేఖల్లో, ఆదాయ పన్ను రీఫండ్‌కు సంబంధించిన ప్రతి పత్రాన్ని సమర్పించాలని, లేదంటే కంపెనీ స్టాండిరగ్ ఆర్డర్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారని ఉద్యోగులు శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆరోపణల ప్రకారం, జీతాల లెక్కల సమయంలో ఆదాయపన్ను మినహాయింపు విషయంలో కంపెనీ సరైన జాగ్రత్తలు తీసుకోలేదని, ఫలితంగా, చాలా మంది ఉద్యోగుల నుంచి అధికంగా పన్నులు మినహాయించబడ్డాయని, తగినన్ని మినహాయింపులు అనుసరించకుండా, ఒక్కో ఉద్యోగి నుండి 3 నుంచి 4 లక్షల రూపాయల వరకూ అధికంగా పన్ను మినహాయించడంతో, ఆ మొత్తాన్ని వారు ఆదాయపన్ను శాఖ నుండి రీఫండ్‌గా పొందారని తెలిపారు. అయితే, ఇప్పుడు ఆ పన్ను రీఫండ్‌పై ప్రశ్నిస్తూ, అందుకు సంబంధించిన అన్ని రకాల డాక్యుమెంట్లు సమర్పించాలని యాజమాన్యం ఉద్యోగులను ఆదేశిస్తోందని, చాలా మంది ఉద్యోగులు పదో తరగతి కూడా చదవలేదని, టాక్స్ నిబంధనల గురించి అవగాహన కూడా తక్కువగా ఉంటుందని ఉద్యోగులు తెలిపారు. ఇంతవరకు ఈ విషయంపై ఎటువంటి అవగాహన కల్పించని కంపెనీ, ఒక్కసారిగా ఉద్యోగులకు నోటీసులు పంపించడం, వారిపై చర్యలు తీసుకోవాలనే భావన వ్యక్తపరచడం తీవ్రంగా కలకలం రేపుతోందని ఉద్యోగులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వారికి విధుల్లో ఉన్నప్పుడే ఈ రీతిలో సమస్యలు వస్తే, రిటైర్ అయిన తరువాత ఏమవుతుందనే భయం కూడా కలుగుతోందని, కుటుంబ సభ్యులు కూడా తమ కుటుంబ భవిష్యత్తుపై భయపడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను ఉద్యోగుల పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిగణించి, తమ మీద అన్యాయంగా పడుతున్న భారం తొలగించి, దీనికి సరైన పరిష్కారం చూపాలని సింగరేణి ఉద్యోగులు కోరుతున్నారు. ఈవిషయంలో కార్మిక సంఘాలు కూడా చొరవ తీసుకొని తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు

# భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న మోడీ సర్కారు

**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి చలపతి రావు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

మోడీ సర్కారు భారత రాజ్యాంగాన్ని ఖూనిచేస్తూ, ప్రజల మధ్య భావోద్వేగాలని రెచ్చగొడుతుందని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి చలపతి రావు అన్నారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ అజెండా అమలు చేస్తుందని అన్నారు. మతం వ్యక్తిగతమని, కానీ మతం పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో పాలక వర్గ పార్టీలు ప్రజల ఆలోచనలు వక్రమార్గం పట్టిస్తున్నాయని అన్నారు. మహిళలు, దళితులు, ఆదివాసీల మీద దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాల పట్ల మోడీ ప్రభుత్వానికి ఎటువంటి పట్టింపు లేదని, నేరస్తులు మైనారిటీ మతాలకు చెందినవారు అయినప్పుడు మాత్రమే మతం రంగు పులిని ఘర్షణలు సృష్టిస్తున్నారన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలను చైతన్యం చేయడానికి మతసామరాస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ముందుకు సాగాలని, ప్రజా సమస్యలు, పౌర హక్కులు, లౌకిక ప్రజాస్వామ్యం, సామరస్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం, నిరంకుశ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మతోన్మాదం, కులోన్మాదం, రాజకీయాలకు తెలంగాణలో స్థానం లేదని చాటి చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తెలంగాణ ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర.ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని



పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు ఐ.కృష్ణ, ఎం.శ్రీనివాస్, ఎ.వెంకన్న, ఈ.రామకృష్ణ, మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, ఈ.రాజేందర్, గుండేటి మల్లేశం, ఐ.రాజేశం, ఎం.దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఆరుముళ్ళ తిరుపతి, స్వామి, ఎం.కొమరయ్య, ఎస్.తిరుపతి, శేఖర్, ఎస్.ప్రసాద్, కే.ధర్మేందర్, ఈ.మంగ తదితరులున్నారు.

# ఉచిత శిక్షణల కోసం దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ తెలంగాణ వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రం వారిచే ఎస్ఎస్‌సి, ఆర్ఆర్‌బి, బ్యాంకింగ్ పోస్టులకు ఉచిత శిక్షణ కొరకు అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవాలని పెద్దపల్లి డిబిసిడిఓ జె.రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన యువత నుండి ఆన్ లైన్ ద్వారా అప్లికేషన్స్ ఆహ్వానిస్తున్నట్లు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చివరి ఈ నెల 9 వరకు గడువు ఉందని, రిజిస్ట్రేషన్ కోసం అభ్యర్థులు సంప్రదించవలసిన వెబ్ సైట్‌ను సందర్శించాలని, మరిన్ని వివరాలకోసం ఫోన్ నెంబర్ 08782268686లో లేదా కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## పెద్దపల్లి వార్త



# ఓసిపి 5లో జిఎం సేఫ్టీ కార్పొరేట్ సందర్శన

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్ట్ జిఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్ గురువారం నైట్ షిఫ్ట్‌లో ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రక్షణ పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన పరిశీలించారు. ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ వద్ద మ్యాప్‌లను పరిశీలించారు. డంప్ యార్డును పరిశీలించి, డంప్ ఎడ్జ బెర్మ్‌లు టైర్ కన్నా ఎత్తుగా ఉండాలని సూచించారు, రక్షణ పట్ల చేపట్టాల్సిన ప్రణాళికల గురించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రాజెక్ట్‌లో కోల్ బెంచ్‌లు, ఫైర్ ఫైటింగ్ విధానం గురించి చర్చించారు. పని ప్రదేశాలలో తప్పని సరిగా రక్షణతో విధులు నిర్వహించాలని, ప్రతి ఒక్క ఉద్యోగి తప్పని సరిగా రక్షణ సూత్రాలను పాటిస్తూ విధులు నిర్వహించేలా చూడాలని, రక్షణ పట్ల ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ కెహెచ్ఎన్.గుప్తా, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, షిఫ్ట్ ఇన్‌ఛార్జిలు జి.రమేష్, ఎన్.సంతోష్ తదితరులున్నారు.

# ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు కార్పెట్ పంపిణీ


గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ 13వ డివిజన్ విఠల్ నగర్‌లోని 5 అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల కూర్చొవడానికి పడుకోవడానికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఆర్‌కె గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ కుమార్ కార్పెట్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లల కోసం కుర్చీలు కూడా ఇస్తానని తెలిపారు. సామాజిక సేవలో ముందు ఉంటూ, డివిజన్‌లో తన దృష్టికి వస్తున్న ప్రతీ సమస్యను పరిష్కరిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, భరోసా ఫౌండేషన్ చైర్మన్ నసీమా, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ శ్రీలత నేత, బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షున్ని కలిసిన నాయకులు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ఇటీవల నూతనంగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులుగా ఎన్నికైన కర్రే సంజీవ రెడ్డి ని శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడే జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోనిజవహర్ నవోదయ విద్యాల్నయ లో 9వ తరగతి ,పదకొండవ తరగతిలో పరిమిత సీట్లకై ప్రవేశ పరీక్ష ను శనివారం నిర్వహిస్తున్నట్లు నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ మంగతాయారు తెలిపారు జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండిలో 9 వ తరగతి పదకొండవ తరగతి పరిమిత సీట్లకై నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసము కరీంనగర్ పట్టణం లోఅన్ని ఏర్పడినట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ పి మంగతాయారు తెలిపారు 9వ తరగతిలో ప్రవేశానికి గాను 1340 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 11వ తరగతి లో ప్రవేశానికి గాను 1278 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు అభ్యర్థులందరికీ కరీంనగర్ పట్టణం లో 12 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలియజేశారు.



ఈ పరీక్షకు హాజరైన విద్యార్థులు ప్రతి ఒక్కరు హాల్ టికెట్ తప్పనిసరిగా పరీక్ష కేంద్రానికి తీసుకొని రావాలని తెలిపారు హాల్ టికెట్ లేకుంటే పరీక్ష రాయుటకు అనుమతి ఉండదని తెలిపారు హాల్ టికెట్ తో పాటుగా ఆధార్ కార్డు ప్రూఫ్ ను తీసుకు రావాల్సి ఉంటుందన్నారు అభ్యర్థులందరూ తప్పనిసరిగా 10 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు లేటుగా వచ్చిన వారిని పరీక్ష రాయుటకుఅనుమతించబడదరు అని తెలిపారు హాల్టికెట్స్ లో ఇచ్చిన సూచనలన్నీ తప్పనిసరిగా పాటించాలని కోరారు

చొప్పదండి వార్త



# మారక ద్రవ్యాలతో భవిష్యత్ అందకారం

చొప్పదండి ప్రభాతవార్త



రూరల్ ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్ మారక ద్రవ్యాలను విద్యార్థులు తీసుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ ఎస్ అశోక్ కుమార్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని కస్తూరిబా పాఠశాలలో మారకద్రవ్యాలంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం చొప్పదండి మండలం రుక్మాపూర్ కేజీ వి బి పాఠశాలలో మత్తు పదార్థాల పైన నిర్వహించిన అవగాహనా సదస్సులో మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన విద్యార్థుల భవిష్యత్తు అంద కారమయం అవుతుందని, జీవితంలో నిష్ప్రయోజకులుగా మిగిలి పోతారని విద్యార్థుల కు వివరించి వారి భవిష్యత్తు కాపాడుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గారి సూచన మేరకు పాఠశాలలో కాన్షియస్నెస్ క్లబ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో భాలరక్షక్ కో ఆర్డినేటర్ సాయి కిరణ్, నషా ముక్త్ భారత్ మాలతి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఎక్సైజ్ సిబ్బంది అశోక్, ప్రశాంత్ పాల్గొన్నారు

# చర్మ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

..అదనపు జిల్లా వైద్యాధికారి సుధా



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు చర్మవ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు వైద్యాధికారి సుధా అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడా రు కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్ స్వాతి హెచ్ ఎస్ స్వాతి మండల వైద్యాధికారి కీర్తన డిఎన్ఎంఓ నికత్ సిహెచ్ఓ వెంకటస్వామి డాక్టర్ షమీన సిబ్బంది ప్రకాష్ రావు కృపా దేవి సూపర్డెంట్ సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఎన్ఎంఎం నల్లల పుష్పలత ఆశా వర్కర్లు పద్మ స్వరూప నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేడు పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని కమలాపూర్, వంగపల్లి, గూడూరు, దేశరాజు పల్లి ఏజీయల్, శనిగరం సబ్ స్టేషన్ పరిధిలోని శనిగరం, గోపాల్ పూర్, లక్ష్మిపూర్, నేరెళ్ల గ్రామాలలో రెండవ శనివారంన సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు తాత్కాలికంగా అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రాములు తెలిపారు. కావున ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు, రైతులు, విద్యుత్తు అంతరాయం కలుగు సమయంలో సహకరించాలని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శించి సాయం అందించిన ఎమ్మెల్యే

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం ముత్యంపేటలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మల్యాల నరేష్ కుటుంబాన్ని శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి సానుభూతి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన 10 వేల ఆర్థిక సహాయాన్ని వారికి అందించారు, ఇదే గ్రామంలో పొన్నగంటి అంజయ్య అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనంద రెడ్డి ,ఆది రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్ తిరుపతి ,సతీష్ రెడ్డి, లక్ష్మణ్, ప్రకాష్ రెడ్డి ,చంద్రశేఖర్ ,అనిల్ సంజీవ్, శీను ,వంశీ ,రవి ,బాబు, అనిల్, వినయ్ ,కిషన్ రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు

# నేడు మల్యాల లో విద్యుత్ సరఫరా లో అంతరాయం

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలం మల్యాల, తకలపల్లి లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులు చేపడుతున్నందున శనివారం రోజు ఈ రెండు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని మల్యాల ఏఈ దయానంద్ తెలిపారు, మల్యాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల ముత్యంపేట ,రాజారం , ముత్యంపేట నూకపల్లి, తకలపల్లి సబ్ స్టేషన్ పరిధిలోగల తకలపల్లి ,మేడమ్ పల్లి, మానాల గ్రామాలలో విద్యుత్ అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు

# ఘనంగా కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు ఉత్సవాలు




**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులకు మొదటి సంవత్సర విద్యార్థులు శుక్రవారం స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ లో ఘనంగా వీడ్కోలు ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్‌లో గత సంవత్సరం అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల అధినేత సుధాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. బాగా చదువుకున్న వారికి మంచి అవకాశాలు ఉన్నాయని, మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కాకతీయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవిబాబు, శ్రీనివాసరావు, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సేవభావాన్ని చాటుకున్న వొడ్నాల యజ్ఞశే

గంగాధర.. ప్రభాత వార్త



గంగాధర మండలం వెంకంపల్లి గ్రామనికి చెందిన జి శరణ్య, పత్తికుంటపల్లి గ్రామనికి చెందిన టి కీర్తన అనే విద్యార్థుల స్కూల్ ఫీజును తన స్వంత ఖర్చులతో చెల్లిస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్న చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. వొడ్నాల యజ్ఞేశ్ అందులో భాగంగానే ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠశాలను సందర్శించి. ఇద్దరు చిన్నారుల పాఠశాల ఫీజు రూ. 44,000 లను చెల్లించారు. ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడి వారి చదువుకి సంబందించిన విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

# ఘనంగా మాత రామా బాయి అంబేద్కర్ జయంతి


మల్యాల, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి భీమ్రావు అంబేద్కర్ 127 వ జయంతి సందర్భంగా శుక్రవారం మల్యాల బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు నల్వాల సంజీవ్, మునుగూరి శంకర్, దొనకొండ అనిల్, ఎడిపల్లి రాజన్న ,పో డేటి గంగారం, తిరుపతి ,గంగాధర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల సర్వే నివేదికలో లోపాలు.... తిరిగి సర్వేకు డిమాండ్ చేస్తున్న బిజెపి

కమలాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ కుల సర్వే నివేదిక లోపాలతో చిక్కుకున్నట్లు బిజెపి సీనియర్ నాయకుడు కట్కూరి అశోక్ రెడ్డి తెలిపారు. ఆయన నివేదిక యొక్క ప్రామాణికతను ప్రశ్నించి, సంఖ్యలలో వ్యత్యాసాలను పేర్కొంటూ ముఖ్యంగా వెనుకబడిన తరగతులు జనాభాకు సంబంధించి, ఇది ప్రస్తుత నివేదికలో 2014 లో 51 శాతం నుండి 46 శాతం కి తగ్గిందని, ప్రభుత్వ అధికారిక రికార్డులు తెలంగాణలో క్రైస్తవులను చూపించలేదని అశోక్ రెడ్డి ఎత్తి చూపారు. ప్రభుత్వం క్రమరాహిత్యాలను వివరించాలని తిరిగి సర్వే చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైభవోపేతంగా ఒమాన్‌లో శ్రీ రాజరాజేశ్వర స్వామి కళ్యాణం

**- పాల్గొన్న ప్రభుత్వ విప్,**

**వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



ఒమాన్ (మస్కట్)లోని బర్క సిటీలో ఒమాన్ తెలంగాణ సమితి ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కల్యాణ మహోత్సవం శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. ఈ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం తొలిసారిగా మస్కట్‌లో జరగడం ఆనందంగా ఉందని, భక్తుల కోర్కెలు తీర్చే స్వామి వారి కృప అందరిపై ఉండాలని, దేశ, విదేశాల్లో ఉన్న భక్తులకు ఆయు రారోగ్యాలతో సంతోషంగా ఉండా లని స్వామి వారిని వేడుకున్నారు. నిర్వాహకులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ, సనాతన ధర్మాన్ని, ఆలయ మహోత్సవాలను ప్రపంచానికి చాటుతున్న ఒమాన్ ప్రవాస తెలంగాణవాసుల త్యాగం, భక్తి అభినందనీయమని అన్నారు. తెలంగాణ గల్ఫ్ కార్మికులు తమ వేదనను మరిచిపోయి, రాష్ట్ర సంస్కృతిని విదేశాల్లో పరిరక్షిస్తూ బ్రహ్మోత్సవాలు, కల్యాణ మహోత్సవాలు, పండుగ వేడుకలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

# వేములవాడ వార్త



## కనగర్తిలో ఫీవర్ సర్వే

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామంలో శుక్రవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జ్వరపీడితులను గుర్తించి, గ్రామ పంచాయతీ ఆఫీస్‌లో హెల్త్ క్యాంప్ చేపట్టారు. ఈసందర్భంగా వారికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామాల్లో ఎవరైనా అనారోగ్య బారిన పడితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణు మాధవ్, పశు వైద్యాధికారి డాక్టర్ అఖిల్, ఎంపిఒ, వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా యువ చైతన్య దీపం ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం

**తెలంగాణ చౌక్ లో కేక్ కట్ చేసి**

**సంబరాలు నిర్వహించిన ఫౌండేషన్ సభ్యులు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:




పేద ప్రజలకు ఆకలి తీరుస్తూ పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్న వేములవాడ యువ చైతన్య దీపం పౌండేషన్ 12వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వేములవాడ తెలంగాణ చౌక్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు శేఖర్ సేనాపతి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి మాట్లాడుతూ పేద ప్రజలకు ఆకలితో ఉన్నవారికి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆహారాన్ని అందిస్తూ వారి ఆకలిని తీర్చడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శేఖర్ సేన పతిని శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోటరాజు, నాగుల రాము ,అంబటి చంద్రశేఖర్ ,ఫౌండేషన్ మైనార్టీ అధ్యక్షులు ఎండి రజాక్ , ఫౌండేషన్ నియోజకవర్గం ఇంచార్జ్ కాసర్ల భాస్కర్ , జింక శ్రీనివాస్, జడల రాజశేఖర్, ఫౌండేషన్ టీం తదితరులు పాల్గొన్నారు

## రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

**- స్వామివారిని దర్శించుకున్న 25వేల మంది భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్త జన సంద్రంగా



మారింది. శుక్రవారం భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. పట్టణంలో రోడ్లు ఎరుపుగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దాదాపు 25వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## మారుపాక గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజుల కింద ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ట, యంత్ర ప్రతిష్టలతో పాటు మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9 వ తేదిన అమ్మవారికి బోనాలు, 16 వ తేదీన పుట్ట బంగారం, 27 న కళ్యాణం జరుగుతుందని, ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ, భక్తులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని యాదవ సంఘం సభ్యులు కోరారు ఈ కార్యక్రమంలో సాగర్ శర్మ, రవి శర్మ, యాదవ సంఘం అధ్యక్షులు ముడికె తిరుపతి, ఉపాధ్యక్షులు పెరంగని పోచయ్య, ఎడ్ల మల్లికార్జున్, సంఘం సభ్యులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నిబంధన ప్రకారం ఇసుక తరలించాలి

**-రెవెన్యూ అధికారులు**

**-వేములవాడ రూరల్ మండలం**

**లింగంపల్లి గ్రామంలో ఇసుక రిచ్ ఏర్పాటు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలో లింగంపల్లి గ్రామంలోని మూల వాగులో ఇసుక రీచ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పర్మిషన్ ఇచ్చారు . 30 ట్రాక్టర్లకు గాను ఒక్కో ట్రాక్టర్ కి మూడు ట్రిప్పుల చొప్పున ఇసుక తరలింపుకు డిడి రుసుము చెల్లించారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## వైభవంగా మహాలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవం

**- హోమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ చైర్మన్ దంపతులు**

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో మహాలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు రాజు శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ గణపతి, శ్రీ పార్వతీ సమేత శ్రీ మహా లింగేశ్వర స్వామి ప్రధమ వార్షిక మహోత్సవం వైభవంగా జరిగింది. 12 మంది జంటల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు దంపతులు హోమంలో పాల్గొన్నారు. అనంతరం పండితులు ప్రత్యేక అర్చనలో భాగంగా గణపతి పూజ, పున్యవహచనం, రక్షాబంధనం, అష్టోత్తర శత ఘటిత్సవం, అలంకరణ, మూల మంత్ర హోమం, పూర్ణాహుతి, కుంభప్రోక్ష ఇత్యాది కార్యక్రమాలతో పాటు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త ఎలిగేడు:



గ్రామాల్లో వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎలిగేడు ఎంపీ ఓ అరిఫ్ హుస్సేన్ అన్నారు శుక్రవారం ఎలిగేడు మండలం బురహాన్ మియాపేట గ్రామంలో త్రాగునీటి సరఫరా పై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు గ్రిడ్ ఏఈ సూర్య తేజ తో కలిసి గేట్ వాల్స్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని సూచించారు వీరి వెంట పంచాయతీ కార్యదర్శి సుంక మహేష్ గ్రిడ్ సిబ్బంది పాల్గొన్నారు

## మారుపాకలో శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మూడు రోజుల కింద ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ధ్వజస్తంభ ప్రతిష్ట, యంత్ర ప్రతిష్టలతో పాటు మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9 వ తేదిన అమ్మవారికి బోనాలు, 16 వ తేదీన పుట్ట బంగారం, 27 న కళ్యాణం జరుగుతుందని, ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ, భక్తులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని యాదవ సంఘం సభ్యులు కోరారు ఈ కార్యక్రమంలో సాగర్ శర్మ, రవి శర్మ, యాదవ సంఘం అధ్యక్షులు ముడికె తిరుపతి, ఉపాధ్యక్షులు పెరంగని పోచయ్య, ఎడ్ల మల్లికార్జున్, సంఘం సభ్యులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## చిరుతల రామాయణం మాస్టార్ ఆకస్మిక మృతి - పలువురి సంతాపం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గత పాతికేళ్ల క్రితం చిరుతల రామాయణం అంటే గ్రామీణ ప్రాంతాలలో ఎంతో క్రేజీ ఉండేది. అలాంటి చిరుతల రామాయణం గ్రామీణ ప్రజలకు అలవోకగా నేర్పి ఎందరో కళాకారులను తీర్చిదిద్దిన హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీపాద చంద్రయ్య చిరుతల రామాయణం గురువు గుండెపోటుతో రెండు రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలియగానే చిరుతల రామాయణం నేర్చుకున్న అతనికి శిష్యులు, అతని అభిమానులు ఆయన అంత్యక్రియలో పాల్గొనడమే కాక ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. చంద్రయ్య చిరుతల రామాయణాన్ని కళ్ళకు కట్టినట్టుగా నాటి రామాయణాన్ని ప్రజలకు ప్రదర్శించి భక్తి పారవశ్యంలో మునిగి పోయేలా చేసేవారని అనడంలో అతిశయోక్తి లేదు. ఆయన పౌరాణిక నాటక కళారంగాన్ని అతని వారసత్వంగా పెద్ద కుమారుడైన రమేష్ కలలను నేర్చుకున్నాడు. రమేష్ తండ్రి చంద్రయ్య మృతి చెందడన్న విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మేకల తిరుపతి, బిజెపి సీనియర్ నాయకుడు మోతి తిరుపతి, సీనియర్ జర్నలిస్టు మండల యాదగిరి, ఆ గ్రామం మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, సీనియర్ కళాకారులు, జర్నలిస్టులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

# రియల్ ఎస్టేట్ కార్యాలయమా..! ప్రభుత్వ ఆసుపత్రా...!!

-గద్దలపల్లి పీహెచ్సీలో రియల్ ఎస్టేట్ దందా
-మంత్లీ మీటింగ్ పేరుతో రియల్ ఎస్టేట్
-వ్యాపారులతో ఏఎన్ఎంలకు ఆశ వర్కర్లతో మీటింగ్

మంథనిరూరల్ ప్రభాతవార్త:



పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాటుచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాల్సి న వైద్యులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై ఆశ వర్కర్లకు ఏఎన్ఎం తో మీటింగ్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. . వివరాల్లోకి వెళితే మంథని మండలంలోని గద్దలపల్లి పిహెచ్సిలో శుక్రవారం మంత్లీ మీటింగ్ అని చెప్పి మంథని మండలంలోని ఆశా వర్కర్లను ఏఎన్ఎం లను



స్థానిక మెడికల్ ఆఫీసర్ పిలిపించి ఇదే సమయంలో యాదగిరిగుట్ట ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులతో మీటింగ్ పెట్టి వారికి వ్యాపారాల గురించి వివరిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న విలేకరులు వెళ్లి ఫోటోలు తీస్తుండగా ఇది మా మంత్లీ మీటింగ్ రివ్యూ మీటింగ్ అని నువ్వు లేడీస్ ఫోటోలు తీస్తున్నావ్ అని బయటికి పంపించాడు. మంత్లీ మీటింగ్ అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారులు బయట వ్యక్తులు ఎలా వచ్చారని ప్రశ్నించగా బయటకు వెళ్ళండి అని స్థానిక మెడికల్ ఆఫీసర్ విలేకరుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. కాగా ఈ విషయం పైన జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా ఈ సంఘటన పైన పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని విధి నిర్వహణలో వ్యాపార వ్యవహారాలు నిర్వహిస్తున్న వైద్యులపైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్వో తెలిపారు. ఇదిలా ఉండగా గద్దలపల్లి పీహెచ్సీలో మంత్లీ మీటింగ్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాప్నార నిర్వహిస్తున్న డాక్టర్ ను. వివరణ కోరగా తాను నెలవారి సమావేశం మాత్రమే నిర్వహిస్తున్నారని ఎలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించడం లేదని తెలిపారు.

# మంథని వార్త

## హన్మకొండ జిల్లాలో న్యాయవాదిపై దాడి పట్ల ఖండన

మంథని ప్రభాతవార్త:



హనుమకొండ జిల్లా లో సినియర్ న్యాయవాది గంధం శివ పై హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి తో పాటు మరికొంతమంది పోలీసులు చేసిన దాడిని న్యాయవాది హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు ఇనుముల సతీష్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ట్రాఫిక్ పోలీసులు సదరు న్యాయవాదిపై దాడి చేయడమే కాకుండా నానా దూర్భాషలు ఆడి వారిపైనే కేసు పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. రాష్టంలో విధి నిర్వహణలో కొన్నిచోట్ల కొంతమంది పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శిస్తూ రాజకీయ నేతల ప్రసన్నం కోసం పోస్టింగ్స్ కోసం న్యాయవాదులపై దాడులు చేయడం, కేసులు పెట్టడం సర్వ సాధారణం అయిందనీ అన్నారు. హన్మకొండ ట్రాఫిక్ సి. ఐ మరియు పోలీసులు చేసిన దాడిపై కేసు కూడా నమోదు చేసిన ప్రభుత్వం వెంటనే విచారణ కూడా జరిపించి సదరు సి. ఐ. తో పాటు పోలీసులను సస్పెండ్ చేసి, భవిష్యత్లో న్యాయవాదులపై ఎలాంటి దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగించి,భద్రతతో లక్ష్యాలను అధిగమించాలి

ఆర్.జి3 జి.యం
రామగిరి ప్రభాతవార్త:




యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించు ి వాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. శుక్రవారం ఓసిపి2 ఉపరితల గని నందు ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కి చెందిన 40 టన్నుల సామర్థం గల సుమారు 1కోటి 73 లక్షల విలువ చేసే నూతన క్రేన్ యంత్రాన్ని రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రత తో కూడిన ఉత్పత్తిని అందరము కలసికట్టుగా పనిచేసి సాధించుకోవాలని, యంత్రము లో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరము వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రత తో పనిచేయాలని యంత్రంలో చిన్న మరమత్తు పని ఉన్నా త్వరగా రిపేరు చేయించుకోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసిపి2 ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్రరెడ్డి, రామిళ్ళ మనోహర్, ఏరియా ఇంజినీర్ వై. వి. శేఖర బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం. రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి. హెచ్. వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం. వి. ఎన్. ఎ. చంద్రశేఖర్, మేనేజర్ కె. వి. రామారావు, బేస్ వర్క్ షాప్ ఇంఛార్జ్ ఉపేందర్, పిట్ కార్యదర్శి బి. పోషం, లతో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న శ్రీను బాబు

మంథని ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్బాబు సోదరుడు శ్రీనుబాబు శుక్రవారం. మంథని మండలంలోని పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని లక్కేపూర్ గ్రామానికి చెందిన దుడపాక లింగమ్మ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కరీంనగర్ లోని ఆర్. బి. ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మంథని పట్టణానికి చెందిన లక్ష్మీ శ్రీజ దుర్గ ప్రసాద్ రెడ్డి గార్ల వివాహ వేడుకల్లో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెద్దపల్లి ట్రాఫిక్ ఎస్ ఐ ఠాకూర్ సహదేవ్ సింగ్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు జరగకుండా చూసుకోవాలి

-టూ టౌన్ ఎస్సై సురేష్
రామగిరి ప్రభాతవార్త :



విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం జరగకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గోదావరిఖని టూ టౌన్ ఎస్సై సురేష్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు ఆదేశాల మేరకు రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇప్పటివరకు చాలా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం అయ్యాయని దీంతో రైతులకు నష్టం వాటిల్తోందని పేర్కొన్నారు . కేవలం వేల సంఖ్యలో వైర్ దొంగతనం చేస్తే లక్షలాది రూపాయలు రైతులు పంటలు ఎండిపోయిన నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే 100 నెంబర్కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. రాత్రి వేళల్లో రైతులు సైతం గస్తీ తిరుగుతూ ట్రాన్స్ఫార్మర్లపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ అప్పాసి నాగరాజు పటేల్ ,లైన్మెన్ రాజేందర్, గ్రామస్తులు ముసుకుల నరేందర్ రెడ్డి, గడ్డం సదయ్య, జనగామ కృష్ణ, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాల్వల నిర్మాణానికి సింగరేణి అధికారుల సర్వే

రామగిరి ప్రభాతవార్త:



కమాన్ పూర్ మండల పరిధిలోని పెంచికలపేట గ్రామంలో సింగరేణి సంస్థ ఆర్జీ టు ఇంజనీర్లు మురికి కాల్వ నిర్మాణానికి సర్వే నిర్వహించారు. గ్రామంలో మురికి కాలువలు మరియు రోడ్లు నిర్మించాలని సింగరేణి సంస్థ ఆర్ జి టు జి ఎం బండి వెంకటయ్యకు పల్లె నారాయణ వినతి పత్రం ఇటీవల సమర్పించారు. దీని గాను స్పందించిన జిఎం సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ సివిల్ ఇంజనీర్ శ్రీరాముల నరేష్ ను పంపించి కొలతలు చేశారు. రోడ్డుకు మరియు మురికి కాలువలకు స్పందించిన జిఎంకుపల్లి నారాయణ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుగు రాళ్ల శంకర్, జంపాల శ్రీనివాస్ ,గండికోట రాము, పెగడ సతీష్, మబ్బు హరికృష్ణ ,కొత్త మల్లేష్, కిట్టు, పల్లి అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రామగిరి ప్రభాతవార్త:

నేడు శనివారం రామగిరి మండలంలోని బేగంపేట్ సబ్ స్టేషన్లలో మరమ్మత్తుల కారణంగా బేగంపేట్, నాగేపల్లి గ్రామాల్లో విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని ఏఈ కే. మహేందర్ రెడ్డి ఒక ప్రకట ద్వారా తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం జరుగునని, విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఈనెల 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 10వ తేదిన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ... 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి ఈనెల 10వ తేదీ ఆల్బెండజోల్ టాబ్లెట్ మింగించవలసి ఉంటుందని, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ పొడిచేసి, 2 నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడిచేసి, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ ఏదైనా ఆహారము తీసుకున్న తర్వాత నమిలి మింగించవలెనని అన్నారు. ఖాళీ కడుపుతో టాబ్లెట్ తీసుకోరాదరని సూచించారు. ఈ టాబ్లెట్లు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్ల యందు అంగన్వాడీ స్కూల్లో గల పిల్లలకు వేస్తున్నారని, ఒకవేళ ఆరోజు వేసుకొని పిల్లలు తిరిగి ఈనెల 17వ తేదిన తీసుకోవాలని అన్నారు. ఎంఈఓ శ్రవణ్, హెల్త్ సూపర్వైజర్స్ శశికుమార్, హేమలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, ఏఎన్ఎంఎస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్కూల్ టీచర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# స్థానిక పోరుకుపై అంటున్న యువత

**-చాప కింద నీరులా ప్రచారం లో ముందంజ**
**-ప్రధాన పార్టీ అభ్యర్థులకు దీటుగా పోటీ**

ఎండపల్లి ప్రభాతవార్త:




స్థానిక యువకులు ,రాజకీయ నాయకులు, ప్రజాసేవ పై ఆసక్తి ఉన్న వారీ దృష్టి పంచాయతీ ఎన్నికల పై పడింది. పంచాయతీ, ఇతర స్థానిక సంస్థల ఎన్నికల పై రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో పోటీ చేసేందుకు రాజకీయ నాయకులు, యువత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సర్పంచ్ గా ఈ సారి మన గ్రామంలో పలువురు పేర్లు వినబడుతున్నాయని, వారిలో ఎవరికీ అవకాశం ఉంటుందని రహస్యంగా పలువురు ఆశావహులు సన్నిహితుల ద్వారా సర్వే చేసుకుంటున్నారు. తనకు తెలిసినంత వరకు ప్రజల్లో తన పట్ల చెడు ఉద్దేశం అయితే ఏమీ లేదని, పైగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉందన్న నమ్మకంతో పోటీ చేసేందుకు ముందుకు వస్తున్నా అంటున్నారు,లక్షలు ఖర్చు అయినా పర్వాలేదు కానీ, టార్గెట్ సర్పంచ్ కావడమే, మాత్రం మిస్ కావద్దని పట్టుదలతో రాజకీయ ప్రవేశం చేస్తున్నారు. పోటీలో ఎవరు నిలబడిన నిలబడలేకపోయిన, నేను మాత్రం పోటీలో దిగుతున్నారంటూ బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు పోటీ చేసేందుకు విముఖత వ్యక్తం చేసిన వారు సైతం సర్పంచ్ పదవికి పోటీ చేస్తే ఎలా ఉంటుందన్న విషయమై ముఖ్యులతో,సన్నిహితులతో చర్చిస్తూ, అభిప్రాయాలు మరీ అడిగి తెలుసుకుంటున్నారు. ఇంకొందరైతే హేమాహేమీలు సైతం తలపడేందుకు, ఏమాత్రం భయపడకుండా ముందుకు కదులుతున్నారు. ఇప్పటికే కొందరు యువతను , ఆకర్షించే ప్రయత్నం మొదలు పెట్టారు పైగా వారు చేసే కార్యక్రమాలు హైలెట్ చేసుకునేందుకు కొత్తగా గ్రూప్ లు క్రియేట్ చేస్తూ, ప్రజలను యువతను అప్రమత్తం చేస్తున్నారు,ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లోని మేజర్ గ్రామపంచాయతీల్లో ఇప్పుడు ఈ రకమైన ట్రెండ్ జోరందుకుంది. ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్న ఎంతోమంది యువత, రాజకీయాల వైపు దృష్టి పెట్టడం వివిధ పార్టీలకు చెందిన



ప్రముఖులకు నిద్ర పట్టడం లేదు . ఇన్నాళ్లు రాజకీయాల్లో కొనసాగుతూ, రిజర్వేషన్ల వలన ఎటువంటి అవకాశాలు రాక ఎంతోమంది వెనకబడిపోయారు. ఇప్పుడు అవకాశం వచ్చిందన్న సంతోషంతో పోటీకి ఆసక్తి కనబరుస్తున్నారు. సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు ఇంకెవరు ఎవరు నిలబడుతున్నారని వివరాలను సైతం సేకరించి, బలం, బలహీనతల పై చర్చిస్తూ విజయావకాశాలపై అప్పుడే లెక్క లేస్తున్నారు. పలు గ్రామాల్లో ఇప్పటికే యువత చేపడుతున్న కార్యకలాపాలను చూసి కొందరు ఒక్కసారిగా షాక్ కు గురవుతున్నారు. పైగా పోటీకి ఎంత ఎక్కువ మంది నిలబడితే అంత తక్కువ ఖర్చుతో బయటపడవచ్చని ఉద్దేశంతో మరికొందరు పోటీకి దిగుతున్నారు. పోటీలో తప్పకుండా నిలబడాలని డిసైడ్ అయిన వారు మాత్రం ముందుగా ఈ విషయాన్ని వారి వారి కుల సంఘాల నాయకులను యువతకు, తెలియజేస్తూ ఆ తర్వాత ప్రముఖులను కలుస్తూ మద్దతు కూడగట్టుకునే పనిలో నిమగ్నం అయ్యారు

## గట్టి పోటీ తప్పదా..?

మేజర్ గ్రామ పంచాయతీలలో ఈసారి గట్టి పోటీ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ప్రతి ఒక్కరూ పోటీ చేసేందుకు ముందుకు వస్తుండడంతో ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తలనొప్పి తప్పదన్న భావన ఆయా పార్టీల నేతల్లో వ్యక్తమవుతోంది. పార్టీలకతీతంగా జరిగే ఎన్నికలైనప్పటికీ పరోక్ష మద్దతు ఎవరికి ఉంటుందోనన్న ఆందోళన మాత్రం ఆయా పార్టీల నేతల్లో నెలకొంది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉండటం, ఈసారి కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ తరపున గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే పలువురు ఆశావహులు ఆయా పార్టీల పెద్దలను కలుస్తూ తానూ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని పార్టీ మద్దతు తనకు లభించే విధంగా చూడాలని కోరుతున్నారు. పలు పార్టీల పెద్దలు సైతం ఎవరు వచ్చినా కాదనకుండా, యువత అందరికీ హామీ ఇస్తున్నారట, రాజకీయాల్లో ఉంటే ఏదైనా సాధించవచ్చన్న నమ్మకంతో కొందరైతే, డబ్బు సంపాదనతో పాటు, విలువ పెరుగుతుందని ఇంకొందరు , మరికొందరు, వ్యవస్థను మార్చడం కోసమైనా రాజకీయ అండ అవసరమన్న ఉద్దేశంతో పలువురు సర్పంచ్ రేసులో నిలబడుతున్నారట.

## రిజర్వేషన్ల కోసం ఆశావహుల్లో నెలకొన్న ఉత్కంఠ

ప్రభుత్వం రిజర్వేషన్లు తేల్చిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి నుంచే గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. కొందరు నాయకులు ప్రజలను ఆయా వర్గాల వారిని ప్రసన్నం చేసుకుంటూ వారి ఓట్లను ఇప్పటి నుంచి ఆశిస్తున్నారు. ఆయా సంఘాలు నిర్వహించే కార్యక్రమాలు, సామూహిక కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలంటూ పరోక్షంగా కోరుతున్నారు. అయితే తమ సర్పంచ్ స్థానం ఏ సామాజిక వర్గానికి రిజర్వ్ అవుతుందోననే ఉత్కంఠ మాత్రం అన్ని పార్టీల నాయకుల్లో నెలకొన్నది. బీసీ నాయకులు తమ పంచాయతీ బీసీ జనరల్‌కు కేటాయించినా, ఓసీ జనరల్‌కు కేటాయించినా తామే పోటీ చేయాలని, బీసీ మహిళ, ఓసీ మహిళకు రిజర్వు చేస్తే మాత్రం తమ కుటుంబంలో ఉండే మహిళ సభ్యులను బరిలో నిలపాలని భావిస్తున్నారట. అటు ఎస్సీ సామాజిక వర్గం కూడా ఎస్సి అయిన, ఓసి జనరల్ అయిన పోటీలో ఉంటామని సన్నిహితులతో చర్చిస్తున్నారట,ఏదేమైనా వచ్చే స్థానికసంస్థల ఎన్నికలు మాత్రం రసవత్తరంగా జరిగే అవకాశాలు ఉన్నాయనీ యువత భావిస్తున్నారు

# నిర్దేశిత లక్ష్యాలను సాధిస్తూ సింగరేణిలోనే ముందున్న ఓసిపి I

**-సింగరేణి ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర రావు**
**-40 లక్షల టన్నుల సామర్థం గల నూతన క్రేన్‌ను ప్రారంభం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణిలోనే ఓసిపి 1 ముందు ఉంటుందని, మున్ముందు కూడా ఇలాగే కొనసాగాలని సింగరేణి ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఓసిపి 1లో ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీకి చెందిన 40 టన్నుల సామర్థం గల సుమారు 1 కోటి 73 లక్షల విలువ చేసే నూతన క్రేన్ యంత్రాన్ని ముఖ్య అతిథిగా జీఎం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేసేందుకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రతతో కూడిన ఉత్పత్తిని అందరూ సమష్టిగా పని చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. యంత్రాల్లో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరం వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రతతో పనిచేయాలని సూచించారు. యంత్రంలో చిన్న మరమ్మత్తు పని ఉన్నా త్వరగా రిపేరు చేయించుకోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. అనంతరం బ్రేక్‌లో ఉన్న కోమట్స్ డంపర్‌ను మరమత్తు చేసి అందుబాటులోకి తీసుకు వచ్చి సంస్థకు సుమారు కోటి రూపాయలు ఆదా చేసిన ఉద్యోగుల బృందానికి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రరెడ్డి, శ్రీనివాసరావు, ఏరియా ఇంజనీర్ వైవి.శేఖర బాబు, ప్రాజెక్ట్ అధికారి జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎ.ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హరిజన్, బేస్ వర్క్ షాప్ ఇన్‌ఛార్జి జీవి.సత్యనారాయణ, ఫిట్ కార్యదర్శులు డిటి.రావు, సదానందం తదితరులున్నారు.



# ధర్మపురి వార్త

## నేడు విద్యుత్ అంతరాయం

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలం ధర్మపురి ధర్మారం ఏఈ మమ్మద్ ఖాసిం మాట్లాడుతూ ప్రతి నెల రెండవ శనివారం మరమ్మత్తు ద్రుష్ట్యా రేపు అనగా శనివారం రోజున ఉదయం 10 గంటల నుండి 11.30 గంటల వరకు మల్లాపూర్ మరియు కొత్తూరు సబ్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున వినియోగదారులు సహకరించగలరని మనవి.

## హక్కుల రక్షణ, సంస్థ పరిరక్షణకై త్వరలో సేవ్ సింగరేణి పేర ఉద్యమం

**-సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, రాజ్‌కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో కార్మికుల హక్కుల రక్షణ కోసం, సంస్థ పరిరక్షణ కోసం సంస్థ వ్యాప్తంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో త్వరలో సేవ్ సింగరేణి పేరుతో ఉద్యమాలు చేస్తామని యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ సింగరేణిలో ఏడవ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి సంవత్సరం గడిచినా, యాజమాన్యం ఇప్పటి వరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాలానుగుణంగా జరిగే స్ట్రక్చర్, జెసిసి, సిఅండ్ఎండి లెవల్ మీటింగ్‌లు జరపడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారు. ఎఐటియుసి గెలిచిన తరువాత ముఖ్య మైన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సి అండ్ ఎండి లెవల్ మీటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉండగా, చేయకుండా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరుతో యాజమాన్యం సమావేశాలు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మొన్న జరిపిన అసెంబ్లీ సమావేశాలకు లేని ఎన్నికల కోడ్ సింగరేణిలో జరిగే సమావేశాలకు ఎక్కడిదని వారు ప్రశ్నించారు. యాజమాన్యం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా తక్షణమే సి అండ్ ఎండి లెవెల్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుల ముఖ్యమైన సమస్యలైన మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల సమస్య, స్వంత ఇంటి పథకం అమలు, పెర్క్స్ పై ఆదాయపు పన్ను మినహాయింపులు, ఉద్యోగులకు పదోన్నతులు, తదతర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణికి 2డైరెక్టర్‌లను వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు ఎల్.ప్రకాష్, వైవి.రావు, కే.స్వామి, ఆరెల్లి పోషం, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, ఎస్.వెంకట్ రెడ్డి, మానాల శ్రీనివాస్, సోహెల్, ఆకునూరి శంకరయ్య, సిర్ర మల్లికార్జున్, నాయిని శంకర్, ఎం.ఎ.గౌస్, బోయిన స్వామి, వేముల అశోక్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, ఆకుల సురేష్, జే.దేవయ్య, నంది నరేశ్, పడాల కనకరాజు, పర్లపెల్లి రామస్వామి, ఆర్.రాజేశ్వర్ రావు, బిఆర్‌కె రెడ్డి, వినయ్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి రిమాండ్

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం పట్టుకొని రిమాండ్ చేసినట్లు స్థానిక ఎసై శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు .కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన గంట ఎల్లయ్య తండ్రి జన్నయ్య గంగిరెడ్డులకు చెందిన వ్యక్తి ముస్కాన్ పేట గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచగా, అందిన సమాచారం మేరకు సోదా చేయగా అతని నుండి 8 క్వింటాళ్ల బియ్యం స్వాధీనపరచుకున్నామని తెలిపారు . అక్రమ బియ్యం రవాణా చేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు .

# వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**-ముందస్తు చర్యలు చేపట్టాలి**

**-అధికారుల ప్రమంతంగా ఉండాలి**

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలను జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారుశుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని మండలాల పరిధిలోని మిషన్ భగీరథ అధికారులు ఎంపీడీవో ఎంపీఓలతో ఏఈ అధికారులులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇంట్రాలో లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఏదైనా ఆవాసాలకు గ్రిడ్ వాటర్ అందడం లేదా వంటి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వాటర్ డ్రింగ్ ఎస్సారెస్పీ పైప్ లైన్ బల్క్ సమస్య 1 నేల రోజులు పూర్తి అవుతుంది అన్నారు. గత సంవత్సర వేసవికాలం ఉన్న సమస్యలను దృష్టి లో ఉంచుకుని తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రిడ్ ఆర్ డబ్ల్యూఎస్ అధికారుల సమన్వయంతో చేసుకుంటూ మండల స్థాయిలో మీ సమస్యలను ఎంపీడీవో జిల్లా స్థాయిలో మా దృష్టికి తీసుకువచ్చి వెంటనే నిధులు మంజూరు చేస్తాము అన్నారు.నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నీటి వనరుల ప్రాజెక్టు లలో త్రాగు నీరు సరఫరాకు వీలుగా వాటర్ లెవల్స్ మెయింటైన్ చేయాలని. త్రాగు నీటి సరఫరా సంబంధించి లీకేజీలు, పంప్ మరమ్మత్తు ఏవైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం జిల్లాలోని ఆయా మండలాల వారీగా ఇంటి పన్ను చెల్లింపు శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కచ్చితంగా 100 ఇంటి పన్ను వసూలు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలని జడ్పీటిసి ఎంపిటిసి ఎలక్షన్లను రెండు దశల్లో స్థానిక సంస్థల నిర్వహణ ఉంటుందని. ఎలక్షన్ నోటిఫికేషన్ ఏ సమయంలో వచ్చిన ఎంపీడీవోలు ఎంపీ ఓలు తమ తమ పరిధిలోని ఓటర్ల జనాభా ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా పురుషులు మహిళల ఓటర్ లిస్టును మరియు పోలింగ్ స్టేషన్లను కౌంటింగ్ సెంటర్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి గౌతమ్ రెడ్డి, డిపిఒ మదన్ మోహన్, డి ఈ ఈ, మిషన్ భగీరథ అధికారులు ఏ .ఈ .లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లీకేజీలను పరిశీలించిన కమీషనర్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ బి భవన్లో గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంకును, నీటి సరఫరా పైపులైన్ లీకేజీలను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ పరిశీలించారు. స్కూల్ లో గల ఓవర్ హెడ్ ట్యాంక్ 200 కే ఎల్ మంచినీటి సరఫరా పైప్ లైన్ ట్రెయిల్ రన్ లీకేజీలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా రానున్న ఎండ కాలం దృష్ట్యా పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎండాకాలంలో ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఏఈ సతీష్ , రాజు, వినాయక్, ఉదయ్, వాటర్ సప్లై సిబ్బంది ,ఫిట్టర్ లైన్మెన్ , తదితరులు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన నిర్వహించడం జరిగిందని, బీసీల సంక్షేమం కోసం వారి జనాభాకు అనుగుణంగా వారికి ప్రాతినిధ్యం ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎస్సీల వర్గీకరణ కోసం దళితులు పోరాటం చేస్తున్నారని, ఎస్సీల వర్గీకరణ కోసం కోర్టు తీర్పు వచ్చిన వెంటనే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు. కుల గణన విషయంతో పాటు, ఎస్సీల వర్గీకరణ తీర్మానం ఆమోదం జరిగినప్పుడు తాను ఒక ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణతో దళితులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, బీసీల, దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి వారి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, శైలెందర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి ,సుభాష్, బాధనేని రాజేందర్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, అప్పం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ గ్యారెంటీలను వారంలోపు సమర్పించాలి

**-అదనపు కలెక్టర్ డి.వేణు**

**-బ్యాంకు గ్యారంటీ సమర్పణపై సమావేశం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి ధాన్యం కేటాయింపులకు బ్యాంకు గ్యారంటీలను వారం రోజులలో సమర్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కేటాయింపు బ్యాంకు గ్యారంటీ సమర్పణపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, 202425 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ సంబంధించి ధాన్యం కేటాయింపు కోసం 125 మంది రైస్ మిల్లర్లలో 15 మంది మాత్రమే బ్యాంకు గ్యారంటీలు సమర్పించడం జరిగిందని, మిగిలిన రైస్ మిల్లర్లు వారం రోజులలో బ్యాంకు గ్యారంటీలను సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీల జారీ అంశంలో వివిధ బ్యాంకులలో ఆలస్యం అవుతుందని రైస్ మిల్లర్లు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, బ్యాంకు గ్యారంటీల జారీ విషయంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా చూడాలని కలెక్టర్ లీడ్ బ్యాంకు మేనేజర్ను ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీ జారీ అంశంలో బ్యాంకుల నుంచి ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే బ్యాంక్ మేనేజర్ దృష్టికి వెంటనే తీసుకుని వెళ్లాలని అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు వారం రోజుల గడువులోగా ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్కు సంబంధించిన బ్యాంకు గ్యారంటీలను ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ రాజేందర్, బియ్యం సివిల్ సప్లయి శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**- కోరుట్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయాలను నేషనల్ హైవే 63 పనుల పరిశీలన**

కోరుట్ల/మెట్పల్లి, ప్రభాతవార్త:



నేషనల్ హైవే 63 నిర్మాణం కోసం చేస్తున్న భూ సేకరణ పనులను అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ బి సత్య ప్రసాద్ సూచించారు. కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఓ కార్యాలయాల్లో నేషనల్ హైవే 63 పనుల్లో వ్యవసాయ భూములు కోల్పోతున్న ఇల్లు రికార్డును జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శుక్రవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో గల నేషనల్ హైవే 63 రోడ్డు పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసు కున్నారు. పెండింగ్లో ఉన్న పనులను సకా లంలో పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుం డా చేపట్టాల న్నారు. రహదారి నిర్మా ణంలో భూములు కోల్పోయిన రైతులు, నివాసం ఉన్న వారు, ఏర్పాటు చేసుకున్న వసతులపై ప్రభుత్వం నష్టపరిహారం కింద చెల్లించాల్సిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి నిర్మా ణంలో కోల్పోతున్న భూమి, ఇండ్లు, కట్టడాలు, చెట్లు, బో ర్లు, పైపులైన్లు, ఇతర నిర్మాణాలను పరిశీలించి, వాటికి చెల్లించాల్సిన నష్ట పరిహారం అంచన విలువలను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కలిసి చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్ ,మేడిపల్లి ఎమ్మార్వో వసంత,సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త:

09వ తేదీ ఆదివారం రోజున జూలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఉదయం 900గల నుండి మధ్యాహ్నం 200 గంటల వరకు. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ ప్రొఫెసర్ డా!! చొక్కారపు రాము ఎం.ఎస్.ఎంసిహెచ్ సురక్ష హాస్పిటల్ కరీంనగర్ వారిచే ఉచిత వైద్యశిబిరం నిర్వహించబడును.ఈ శిబిరం నందు కీళ్ళనొప్పులు,నడుం నొప్పులు, మెడనొప్పులు,కీళ్ళవాతంతొంటినొప్పులు పోలియో, ఫ్రాక్చర్లు, వంకరకాళ్ళు,సయాటికా,స్పాండిలైటిస్ వంటి సమస్యలకు వైద్యపరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు ఇవ్వబడును.కావున ఈ వైద్య శిబిరమును ప్రజలందరూ సద్వినియోగపర్చుకోగలరని మా యొక్క మనవి.